జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 29 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 52 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాజ్యాంగపరమైన ప్రశ్నలపైనే మాదృష్టి

- ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదు
- సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు
- శబరిమలలో మహిళల ప్రవేశంపై విచారణ

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళల ప్రవేశం, ఇతర మతపరమైన ఆచారాలపై దాఖలైన రివ్యూ పిటిషన్లపై సుప్రీంకోర్టులో

మిగతా1 2లో..

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి): తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడించింది. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను

మిగతా 2లో..

## అమరావతి, హైదరాబాద్ మధ్య
# బుల్లెట్ ట్రైన్


**తెలుగు రాష్ట్రాల మధ్య 70 నిమిషాల్లోనే ప్రయాణం**

### చెన్నై నుంచి కోల్‌కతా మధ్య 4 రైల్వే లేన్లు
### కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి




విశాఖపట్నం,ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి): చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే ఐటీపట్నం కాబోతోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య 70 నిమిషాల్లో, చెన్నై నుంచి అమరావతికి 112 నిమిషాల్లో ప్రయాణం సాధ్యమవుతుందని వివరించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల 08 నిమిషాల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. చెన్నై నుంచి కోల్‌కతా మధ్య రైల్వే లైన్లను 4 లేన్లుగా విస్తరించే పనులు చేపడతామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు సైబరాబాద్ నిర్మించారని.. ఐటీ అభివృద్ధిలో సైబర్ టవర్‌ది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నామని అన్నారు.

మిగతా 2లో..



## ఫ్యూచర్ కోసమే..
# సిటీ నిర్మాణం

- ప్రపంచ దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక
- 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం
- ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది
- అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
- మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ
- గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి
- ప్రజాప్రతినిధులు సిటీ కోసం కృషిచేయాలి
- మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణం
- శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు. ఇప్పుడు నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. జపాన్, జర్మనీ, సింగపూర్ వంటి దేశాల్లోని అత్యాధునిక నగరాల తరహాలో,

మిగతా 2లో..

## నేడు బెంగాల్లో రెండోదశ పోలింగ్

- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- ఎన్ఐఎను అప్రమత్తం చేసిన ఈసీ

కోల్‌కతా,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): పశ్చిమ బెంగాల్‌లో బుధవారం జరగనున్న రెండో దశ పోలింగ్‌కు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా

మిగతా 2లో..





# మహిళా బిల్లును ఆమోదించి తీరుతాం

### 40 ఏళ్లుగా విపక్షాలు అడ్డుకుంటూనే ఉన్నాయి
## వారణాసిలో ప్రధాని మోడీ

వారణాసి,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడానికి తాము ఎంతగానో ప్రయత్నించామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కాంగ్రెస్, ఎస్పీ వంటి ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయాల వల్లే ఆ చట్టం అమల్లోకి రాకుండా ఆగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు అభివృద్ధి చెందడం, అసెంబ్లీలు, పార్లమెంట్‌లకు రావడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని..అందువల్లే 40 ఏళ్లుగా ఈ బిల్లును అడ్డుకుంటూనే ఉన్నారని అన్నారు. తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. మహిళా రిజర్వేషన్ అమలు చేయడానికి కృషి చేస్తూనే

మిగతా 2లో..

## రిలయన్స్ ఫ్రాడ్ కేసులో ఈడీ దూకుడు

**సుమారు 3034 కోట్ల ఆస్తుల అటాచ్**


ముంబై,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ బ్యాంకు ఫ్రాడ్ కేసులో సుమారు 3034 కోట్ల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపుకు చెందిన సుమారు 19,344 కోట్లు అటాచ్ చేశారు.అటాచ్ చేసిన ప్రాపర్టీల్లో ముంబైకి చెందిన ఉషా కిరణ్ బిల్డింగ్, ఖండాలాలోని ఫార్మ్‌హౌజ్,

మిగతా 2లో..

## తెలంగాణ డీజీపీగా సీవీ ఆనంద్


### ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

హైదరాబాద్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్



నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యూపీఎస్సీ ఎంపానెల్ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రస్తుతం సీవీ ఆనంద్ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన డీజీపీగా ప్రమోషన్ పొందనున్నారు. ఈ బాధ్యతలు

మిగతా 2లో..



# ఇలాగైతే విమానాలను నడపలేం

- విమాన ఇంధన ధరలను అదుపు చేయండి
- వెంటనే కేంద్రం జోక్యం చేసుకోవాలి
- కేంద్ర విమానయాన శాఖకు ఎఫ్ఐఏ లేఖ

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): విమాన ఇంధన ధరల పెరుగుదలపై ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎఫ్ఐఏ ఆందోళన వ్యక్తం చేసింది. విమాన ఇంధన ధరల్ని అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ మేరకు కేంద్ర విమానయాన శాఖకు మంగళవారం లేఖ రాసింది. కేంద్రం జోక్యం చేసుకుని విమాన ఇంధన ధరలు తగ్గించకుంటే విమానయానాన్ని కొంతకాలం మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఎఫ్ఐఏ సంస్థ ఇండిగో ఎయింలైన్స్, ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్ వంటి సంస్థలకు ప్రతినిధిగా వ్యవహరిస్తుంది. తాజాగా ఆయా సంస్థల తరఫున కేంద్రానికి లేఖ రాసింది. ఎఫ్ఐఏ ప్రకారం.. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల వల్ల విమాన ఇంధన ధరలు (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్/ఏటీఎఫ్ ) భారీగా పెరిగాయి. దీంతో విమానయాన సంస్థలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. విమాన ఇంధన ధరల పెరుగుదల వల్ల విమానాల నిర్వహణ కష్టమైపోతోంది. ఏటీఎఫ్ ధరలు చమురు సంస్థలకు అందుబాటులో లేకుండా పెరిగాయి. ఒక కిలోలీటర్ చమురుకు దాదాపు రూ.2 లక్షల వరకు ఖర్చవుతోంది. పశ్చిమాసియాలో క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల

మిగతా 2లో..

## పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెంపు

**దేశవ్యాప్తంగా కొరతపై పుకార్లు**
**పుకార్లను ఖండించిన కేంద్రం**
**అలాంటి ఆలోచన లేదని స్పష్టీకరణ**

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): నేడు బెంగాల్ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారంటూ వస్తున్న పుకరా÷–లను కేంద్రం

మిగతా 2లో..

# సంపాదకీయం

## భూసేకరణలతో రైతుల గుండెల్లో రైళ్లు!

రాజధాని అమరావతికి ఇప్పటికే 32వేల ఎకరాలు సేకరించారు. మరో దశలో భూసేకరణకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటి వరకు సేకరించిన భూములకు సంబంధించి రైతులకు సరైన పరిహారం దక్కలేదు. ప్లాట్లు కూడా దక్కలేదు. కౌలు కూడా అరకొరగా అందచేస్తున్నారు. అయినా రైతులు రాజధాని కోసం సర్వస్వం త్యాగం చేశారు. మరిన్ని భూములు సేకరించే ప్రయత్నంలో కొంత వ్యతిరేకత తప్పడం లేదు. మూడు పంటలు పండే, కృష్ణా పరివాహక భూములు ఇవ్వడం సాధ్యం కాదని అంటున్నారు. రైతులకు మంచి ధరలు ఇచ్చి కొనడంలో కూడా సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది. గతంలో ఇచ్చిన భూముల రైతులకు పెద్దగా దక్కింది కూడా లేదు. ఇప్పుడది చాలదన్నట్టు 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 189 కిలోమీటర్ల పొడవున 250 మీటర్ల వెడల్పుతో ఔటర్ రింగురోడ్డు ఒఆర్ఆర్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో గుంటూరు, ఎన్‌టిఆర్, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ప్రభావిత ప్రాంతాల రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పరిటాల నుండి ఇబ్రహీంపట్నం వరకూ కృష్ణానదికి సమీపంగా ఒఆర్ఆర్ నిర్మిస్తామంటూ అక్కడి భూయజమానులతో ఇటీవల అధికారులు చెప్పారు. దీంతో ఇప్పటికే మూడుసార్లు భూసేకరణ కింద భూమిని కోల్పోయామనీ, ప్రభుత్వానికి ఇంకెన్నిసార్లు భూములివ్వాలని రైతులు అభ్యంతరం తెలిపారు. మరోమారు భూసేకరణ పిడుగు పడడంతో వారు ఆందోళనలో ఉన్నారు. దేశంలో అనేక ముఖ్య నగరాల్లో ఒఆర్ఆర్, జాతీయ రహదారులు 70 మీటర్ల వెడల్పుతో నిర్మించగా అమరావతి రింగురోడ్డును 250 మీటర్ల వెడల్పుతో నిర్మించే ప్రతిపాదన సరికాదు. రైతుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్ఎఐ) డిపిఆర్ కూడా సిద్ధం చేసి, ముందుకు పోతుండడం రైతుల ప్రయోజనాలు దెబ్బతీయడమే. వారికి భూమికి భూమి ఇచ్చివుంటే సమస్యలు వచ్చి ఉండేవి కావు. రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఒత్తిళ్లకు గురిచేయడం సరైన పద్ధతికాదు. అమరావతి కోసం తొలి దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతులకు డెవలప్ చేసిన ప్లాట్లు ఇప్పటికీ ఇవ్వలేదు. భూ యజమానులకు కౌలు, పేదలకు పింఛన్లు సరిగా అందడం లేదు. ఇబ్బందులిలా వుండగానే ఏలినవారు రెండవ దశ, అనంతరం మరింత విస్తరించడానికి భూములు సమీకరిస్తామని ఊరూరా తిరుగుతుంటే అన్నదాతల గుండెలు అదురుతున్నాయి. అదేపనిగా వేల ఎకరాలు సేకరించడం వెనక రియల్ మోసం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తొలుత రాజధాని కోసం ప్రతిపాదించిన భూమితో సరిపెట్టుకోకుండా మరోమారు భూసేకరణకు దిగారు. ఇప్పుడు ఓఆర్ఆర్ ప్రతిపాదిస్తున్న మండలాలు, గ్రామాల పరిధిలో భూములు చాలా విలువైనవి. రైతులు, కూలీల జీవనం వాటిపైనే ఆధారపడి ఉంది. ఆ భూముల విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల నుండి రెండుకోట్ల వరకూ ఉంటుంది. భూములు కోల్పోయే రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా కొన్ని గ్రామాల్లో సచివాలయాల ముందు భూముల సేకరణకు సంబంధించి సర్వే నెంబర్లు, ఎల్‌పి నెంబర్లు సేకరించే భూమి విస్తీర్ణం వంటి వివరాలతో నోటీసులు అతికించారు. ఇందులో ఏ రైతు భూమిని ఎంత విస్తీర్ణం ప్రభుత్వం సేకరించబోతోంది వంటి వివరాలు రైతుల వారీగా లేకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం పత్రికల్లో చేసిన ప్రకటన, సచివాలయాల్లో వేలాడదీసిన పత్రాలు పారదర్శకంగా లేకపోవడంతో రైతులు భయాందోళనల్లో ఉన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి సామాజిక ప్రభావ అంచనా వివరించి రైతులు, ప్రజల సమ్మతి పొందడం అవసరం. అటువంటి చట్టబద్ధమైన పక్రియ అమరావతి ఔటర్‌రింగు రోడ్డు ప్రతిపాదిత గ్రామాల్లో ఇప్పటి వరకూ ఎక్కడా చేపట్టకపోవడం ప్రభుత్వానికి తగదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల రేటుకు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్న రైతుల కోర్కె ఎంతో సమంజస మైనది. నయాయబద్దమైనది కూడా. ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే భూముల విలువలు ఎంతగానో పెరుగుతాయని భూ సమీకరణకు రైతులను అంగీకరింపజేయడానికి చెప్పిన ఏలికలు ఆ రైతులకు ఇప్పటి మార్కెట్ విలువనైనా పరిహారంగా చెల్లించలేదు. ఆర్ఆర్‌లో భూమి కోల్పోతున్న ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 71 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కొత్తగా జాతీయ రహదారి వేయాలనుకున్న ప్రాంతం కృష్ణానది బఫర్‌జోన్లో ఉందని, గతంలో వరదలు వచ్చిన సమయంలో పెద్దఎత్తున ముంపునకు గురయ్యా యని, నీటి ఒత్తిడి కూడా ఎన్‌టిఆర్ జిల్లావైపు ఉంటోందని, వరదలు వచ్చిన సమయంలో నష్టం ఎక్కువగా ఉండటంతోపాటు రోడ్డుకు దక్షిణభాగంలో ఉండే గ్రామాలన్నీ మునిగిపోతాయని ధర్మాసనం ఎదుట మొరపెట్టుకున్నారు. అన్నదాతల వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆర్అండ్‌బి, జలవనరులు, ఎన్‌హెచ్ఎఐ అధికారులను ఆదేశించింది. అభివృద్ధి పేరిట భారీగా భూములు గుంజుకుంటున్న ప్రభుత్వం ఇప్పటికైనా విచక్షణతో వ్యవహరించడం అవసరం. ఒఆర్ఆర్ ను 70 మీటర్లకే పరిమితం చేయడం విజ్ఞతగా ఉంటుంది. భూమి కోల్పోయే రైతులను, నష్టపోయే ప్రజలను భాగస్వాములను చేసి వారి ఆమోదంతోనే ముందుకు వెళ్లడం అన్ని విధాలా మంచిది. అలాగే భూములు కావాల్సి వచ్చినప్పుడు బహిరంగ మార్కెట్ ధరలు చెల్లించి సేకరించడం అవసరం. అంతేగానీ రైతులను మహ్యా పెట్టి, వారిని కూలీలుగా దిగజార్చే చర్యలు మాత్రం సహించరానివి.

# ఫ్యూచర్ కోసమే.. సిటీ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

భారత్‌లోనే నాలుగో నగరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. మనకున్న అద్భుతమైన ఆర్ఆర్ఆర్, ఐటీ ఎగుమతులు, కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో మన ఘనతలే ఈ నగరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ఈ నగర నిర్మాణానికి సహకరించే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు.

వచ్చే జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కోవిడ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమాన సర్వీస్ సెంటర్లూ హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడేటా ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం ఒక నగరం కాదు, ఇది రాబోయే తరాల తలరాతను మార్చే అద్భుతమన్నారు. ఈ నగర నిర్మాణం అంత సులభం కాదు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఫ్యూచర్ సిటీలో కలవాలనుకునే గ్రామాలు... గ్రామ సభల్లో తీర్మానం చేసి ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. భవిష్యత్ తరాలకు అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధి గ్రామాల సర్పంచ్‌ల వివరాలు తెప్పించుకోవాలి. తమ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో సభలు పెట్టి తీర్మానాలు చేసి.. కలెక్టర్, మంత్రికి పంపాలి. ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు చేపడతాం. ఆదర్శ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతాం అని సీఎం అన్నారు. ఇకపోతే కేంద్రం దేశవ్యాప్తంగా ఏడు బులెట్ ట్రైన్లను ప్రకటిస్తే.. అందులో మూడు మన రాష్ట్రానికే రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్ కేంద్రంగా ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలను అనుసంధానిస్తూ బులెట్ రైళ్లు పరుగులు తీయబోతున్నాయని చెప్పారు. కేవలం రైళ్లే కాదు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ బస్సు టెర్మినల్‌ను కూడా మనం నిర్మించుకోబోతున్నామని రేవంత్ తెలిపారు. మెట్రో, బులెట్ ట్రైన్, అత్యాధునిక బస్ టెర్మినల్.. ఇవన్నీ ఒకే చోట ఏర్పాటు కాబోతున్నాయన్నారు. త్వరలోనే రంగారెడ్డి జిల్లా ఒక మహా అద్భుతానికి సాక్ష్యం కాబోతోందని చెప్పారు. తాను కూడా ఈ గడ్డ నుండే ఊరికి వెళ్తాను.. అందుకే మీపై ఉన్న అభిమానంతో, ఈ ప్రాంత భవిష్యత్తు కోసం అద్భుతమైన ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ లేనివాడు ఫ్యూచర్ సిటీ అంటున్నాడని కొందరు అంటున్నారు... నా మీద ఏడ్చే వారికి నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి, నేను నా పని చేసుకుంటూనే పోతా.. మీ ఏడుపే నా చెవులకు వినిపించే మధుర సంగీతం అని రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మహేందర్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపి వేం నరేందర్ రెడ్డి, డిజిపి శిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి, హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్



మొదటిపేజీ తరువాయి..

ఆయనను దేశం గర్వించే విజనరీ లీడర్‌గా కేంద్రమంత్రి అభివర్ణించారు. యువనేత లోకేశ్ ఎనర్జీ, నాయకత్వం అద్భుతమని కొనియాడారు. సమస్యల పరిష్కారంలో యువనేతలకు లోకేశ్ ఆదర్శమని పేర్కొన్నారు. తయారీ రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత కీలకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. 2024 నుంచి సెమీకండక్టర్ల తయారీపై కేంద్రం దృష్టి సారించిందని తెలిపారు. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖపట్నానికి రావడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 1 నుంచి విశాఖపట్నం రైల్వే జోన్‌ను నోట్గి÷ చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

# ఇలాగైతే విమానాలను నడపలేం

మొదటిపేజీ తరువాయి..

జఈ పరిస్థితి తలెత్తింది. సాధారణంగా ఎయిర్ లైన్స్ సంస్థల వ్యయంలో 30,40 శాతం ఇంధనానికి ఖర్చవుతుంది. కానీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల పెరుగుదలవల్ల ఈ ఖర్చు 55,60 శాతం పెరిగింది. అందుకే కేంద్రం త్వరగా జోక్యం చేసుకుని ధరలు తగ్గించాలని ఎఫ్ఐఏ కేంద్రాన్ని కోరుతోంది. ఏటీఎఫ్ పై ప్రస్తుతం విధిస్తున్న 11 శాతం పన్నును తగ్గించాలని, అలాగే, రాష్ట్రాలు విధించే వ్యాట్ కూడా తొలగించాలనిల కేంద్రాన్ని కోరుతున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో 25 శాతం వరకు వ్యాట్ ఉన్న సంగతిని ఎఫ్ఐఏ ప్రస్తావిస్తోంది. అలాగే, ఇంధన ధరల్లో స్థిరత్వం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి. ధరల స్థిరీకరణకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలని ఎఫ్ఐఏ కోరుతోంది. ఇంధన ధరల పెరుగుదల వల్ల అనేక మార్గాల్లో విమానాలు నడపడం ఆయా సంస్థలకు భారంగా మారుతోంది. అంతేకాదు.. కొన్ని రూట్లలో విమాన సర్వీసుల్ని తగ్గించడం, రద్దు చేయడం చేస్తున్నాయి. ఫ్యుయల్ ధరలు పెరిగితే, అంతిమంగా విమాన టిక్కెట్ల ధరలు పెరుగుతాయి.

# మహిళా బిల్లును ఆమోదించి తీరుతాం

మొదటిపేజీ తరువాయి..

ఉంటామన్నారు. వారణాసిలో నిర్వహించిన సభలో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడమనే మహా యజ్ఞం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నానని.. అందుకు మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకునేందుకు వారణాసి వచ్చానని ప్రధాని పేర్కొన్నారు. ఈ బిల్లును తేవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని..ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని అన్నారు. సాధారణ కుటుంబాల మహిళలు పార్లమెంటు, అసెంబ్లీలకు రావాలని కోరుకున్నానని తెలిపారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం అధికారం తమ కుటుంబాలకే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు.

మహిళా రిజర్వేషన్లపై తమ పోరాటం ముగిసిపోలేదని, చట్టాన్ని అమలు చేసే వరకు పోరాడుతూనే ఉంటామన్నారు.



## రాజ్యాంగపరమైన ప్రశ్నలపైనే మాదృష్టి

మొదటిపేజీ తరువాయి..

వాదనలు అత్యంత ఆసక్తికరంగా సాగుతున్నాయి. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల భారీ రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నైతికత, మతపరమైన విశ్వాసాల మధ్య జరుగుతున్న చర్చ దేశవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంది. విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టు ధర్మాసనం ఒక కీలకమైన అంశాన్ని స్పష్టం చేసింది. తాము కేవలం రాజ్యాంగపరమైన ప్రశ్నలపై మాత్రమే దృష్టి పెడుతున్నామని, వ్యక్తిగత ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదని కోర్టు తెలిపింది. నిర్దిష్టమైన ఆలయ సంప్రదాయాల కంటే, మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కుల పరిధినే తాము సమీక్షిస్తున్నట్లు వెల్లడించింది. వాదనల సమయంలో ఒక మహిళా న్యాయవాది అస్సాంలోని కామాఖ్య ఆలయ ఉదాహరణను కోర్టు ముందు ఉంచారు. అక్కడ మహిళల రుతుస్రావాన్ని ఒక వేడుకగా జరుపుకొంటారని ఆమె వివరించారు. అదే సమయంలో, అక్కడ జరిగే జంతు బలులను ఆపాలని ఒక పిటిషనర్ కోరగా.. ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆ ప్రస్తావనను తోసిపుచ్చింది. సీనియర్ అడ్వకేట్ శ్రీధర్ పోతరాజు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'మతపరమైన విశ్వాసాలను పరీక్షించేటప్పుడు నాస్తికుల అభిప్రాయాలను కోర్టు పరిగణనలోకి తీసుకోకూడదు' అని ఆయన వాదించారు. మతపరమైన హక్కులు కేవలం భక్తుల కోణం నుంచే చూడాలని, ఆచారాల పట్ల నమ్మకం లేని వారి వాదనలకు ఇక్కడ తావు లేదని ఆయన కోర్టుకు విన్నవించారు. ఆధ్యాత్మిక స్వేచ్ఛ అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్-21 (జీవించే హక్కు)లో అంతర్భాగమని శ్రీధర్ పోతరాజు వాదించారు. మతపరమైన ఆచారాల్లో న్యాయస్థానాల జోక్యానికి ఖచ్చితమైన పరిమితులు ఉండాలని న్యాయవాదులు కోరారు. వ్యక్తిగత విశ్వాసాలకు, రాజ్యాంగ నైతికతకు మధ్య ఉన్న సమతుల్యతపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

విడుదల చేయనున్నట్లు సమాచారం. మార్చి 14 నుంచి ప్రారంభమైన ప్రధాన పరీక్షలు ఈ నెల 13న పూర్తయ్యాయి. సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తయింది. మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేస్తామని ముందు నుంచి చెబుతున్నా... తాజాగా ఈనెల 29న విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది. దీంతో పరీక్షల విభాగం అన్ని ఏర్పాట్లు చేసింది.

## తెలంగాణ డీజీపీగా సీవీ ఆనంద్

మొదటిపేజీ తరువాయి..

స్వీకరించిన వెంటనే ఈ నియామకం అమల్లోకి వస్తుంది. తెలంగాణ ప్రస్తుత డీజీపీ కె. శివధర్ రెడ్డి ఈనెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీస్ బాస్‌గా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఏప్రిల్ నెలాఖరులో ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవి విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కొత్త డీజీపీ ఎంపిక అనివార్యమైంది. అందుకు రాష్ట్రంలోని సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్ల జాబితాను ఇటీవల యూపీఎస్సీ.. రాష్ట్ర ప్రభుత్వం పంపింది. ఆ జాబితాలో 1991 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యా మిశ్రా ఉన్నారు. వారిలో సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీగా ఎంపిక చేసింది.

## పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెంపు

మొదటిపేజీ తరువాయి..

తోసిపుచ్చింది. అయితే అలాంటిదేమీ లేదని వినియోగదారులకు హామీ ఇచ్చింది. పశ్చిమబెంగాల్ పోలింగ్ ఈనెల 29న పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగనున్నాయంటూ వస్తున్న ఊహాగానాలను కేంద్రం కొట్టివేసింది. అలాంటి ఆలోచన ఏదీ లేదని వివరణ ఇచ్చింది. పశ్చిమాసియాలో ఘర్షణలతో గత రెండు నెలలుగా క్రూడాయిల్ ధరలు 50 శాతం పెరిగాయి. అయినప్పటికే రికార్డు స్థాయిలో గత నాలుగేళ్లుగా రిటైల్ పెట్రోల్, డిజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా చమురు ఉత్పత్తి ధరలు, పంప్ ధరల మధ్య వ్యత్యాసం పెరిగింది. దీంతో ఇంధనం రిటైలర్లు ప్రతిరోజూ రూ.2,400 కోట్ల మేర నష్టాలను చవిచూస్తున్నారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారంతో పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పూర్తికాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం అనివార్యమని బలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో 'ప్యానిక్ బైయింగ్' జరుగుతున్నట్టు తెలుస్తోందని, ఆయా ప్రాంతాల్లో పరిస్థితి గురించి



రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతర సంప్రదింపులు జరుపుతున్నామని, రిటైల్ ఔట్‌లెట్స్‌ను మానిటర్ చేస్తున్నామని, అవసరమైన సరఫరాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, స్టాక్ అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఎలాంటి డ్రైఔట్‌లు లేవని చెప్పారు. 'తగినన్ని ఎల్‌పీజీ, పెట్రోల్, డీజిల్ సరఫరాలు మావద్ద ఉన్నాయి. ధరలు కూడా నిలకడగా ఉన్నాయి. రేట్లలో ఎలాంటి పెరుగుదల లేదు' అని వివరించారు. వదంతులు నమ్మవద్దని కోరారు.

## నేడు బెంగాల్లో రెండోదశ పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

భద్రతను మోహరించింది.రాష్ట్రంలో మొత్తం 294 శాసనసభ స్థానాలకు గాను 152 చోట్ల తొలి దశలో ఈ నెల 23న పోలింగ్ పూర్తయ్యింది. మిగిలిన 142 స్థానాల్లో బుధవారం రెండో దశ పోలింగ్ జరగనుంది. ఈ 142 స్థానాల్లో గత ఎన్నికల్లో టీఎంసీనే 123 చోట్ల విజయం సాధించగా.. భాజపా 18, ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ ఒకచోట గెలిచాయి. అయితే, పోలింగ్‌కు కొన్ని రోజుల ముందు రాష్ట్రంలో నాటుబాంబులు లభించడం, స్వల్ప పేలుడు ఘటనల నేపథ్యంలో ఈసీ అప్రమత్తమైంది. కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడం, ఓటింగ్‌కు అంతరాయం కలిగించేందుకు దుండగులు బాంబులను ఉపయోగించే ప్రమాదం ఉందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకు సూచించింది. రాష్ట్రంలో పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. దక్షిణ పరగణాలు జిల్లాలోని భాంగర్ ప్రాంతంలో ఇటీవల ఓ ఇంట్లో అనేక నాటు బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన ఎన్ఐఏ, ముమ్మర దర్యాప్తు చేపట్టింది.



## రిలయన్స్ ఫ్రాడ్ కేసులో ఈడీ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

అహ్మదాబాద్‌లోని సనాంద్‌లో ఉన్న భూమి ఉన్నాయి. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థకు చెందిన 7.71 కోట్ల విలువైన షేర్లను కూడా జప్తు చేశారు. అనిల్ అంబానీకి చెందిన రైస్ ట్రస్ట్ ఆధీనంలో ఆ గ్రూపు ఉన్నది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఏర్పడిన సిట్ బృందం రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపు కేసులను విచారిస్తున్నది. మనీల్యాండరింగ్‌తో పాటు నిధుల మళ్లింపు, బ్యాంక్ నిధుల దుర్వినియోగం కోణంలో కేసు విచారణ జరుగుతున్నది. ఎస్బీఐ, పీఎన్బీ, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎల్ఐసీ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీబీఐ కేసులు నమోదు చేసింది. ఆ కేసులపై ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఆర్‌కామ్‌తో పాటు ఆ గ్రూపు కంపెనీలు దేశీయ, విదేశీ కంపెనీల నుంచి రుణాలు తీసుకున్నది, ఆ మొత్తం విలువ సుమారు 40,185 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు.

## "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత, మహిళ రక్షణ

- మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాల నివారణ, లింగ సమానత్వం, బాల్య వివాహాల నివారణ
- గుడ్ టచ్ బ్యాడ్ టచ్, యాంటీ ర్యాగింగ్ వంటి ముఖ్య అంశాలపై:బి
- జిల్లావ్యాప్తంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు 6 రోజులపాటు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో:బి
- జిల్లా వ్యాప్తంగా ప్రజలకు, బాలికలకు, మహిళలకు, యువతకు అవగాహన కార్యక్రమాల నిర్వహణ:బి
- కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్:బిబి



**ఏప్రిల్ 28, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళల రక్షణ, పిల్లల భద్రత,, మాదకద్రవ్యాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ, లింగ సమా నత్వం, బాల్యవివాహాల నివారణ,గుడ్ టచ్ బ్యాడ్ టచ్, యాంటీ ర్యాగింగ్ వంటి ముఖ్యాంశాల పై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు, బాలికలకు, మహిళలకు, యువతకు, జిల్లా పోలీస్ షీ టీం భరోసా కేంద్రాల ద్వారా సంయుక్తంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు 6 రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో భరోసా కేంద్రం,షీ టీమ్ సిబ్బంది తో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమాలను జిల్లా పోలీస్ షీ టీమ్, భరోసా కేంద్రం,(ఏహెచ్టియు అంటి హూమెన్ ట్రాఫికింగ్ యూనిట్)జిల్లా పోలీసులు సంయుక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖ, కార్మిక శాఖ, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్ పరిసర ప్రాంతాలు,ప్రజలు గుమిగూడే ప్రదేశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించ బడతాయని, జిల్లా ఎస్పీ నీతిక పంత్ అన్నారు. పని ప్రదేశాల వద్ద మహిళ లపై ఆక్రుత్యాలపై అవగాహన కల్పించ నునట్లు తెలిపారు.ఈ సమావేశం లో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, భరోసా కేంద్రం సబ్ ఇన్స్పెక్టర్ దివ్య, షీ టీమ్ ఎస్సై బిక్కులాల్, షీ టీమ్ సిబ్బంది, భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాము

- హాజీపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



**మంచిర్యాల, 28, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు కాశెట్టి నాగేశ్వరావు ఆధ్వర్యంలో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు తుల మధుసూదన్ రావు మాట్లాడుతూ, గత నెల రోజులుగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చి ప్రభుత్వం ఎప్పుడు కొనుగోలు చేస్తుందో అని ఎండలో పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైస్ మిల్లర్లతో చర్చల పేరుతో ప్రభుత్వం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని, వాతావరణ మార్పుల కారణంగా అకాల వర్షాలు కురిస్తే రైతులు పండించిన పంట పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ పరిస్థితులకు ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.గతంలో మంచిర్యాల జిల్లాలో సుమారు 30 రైస్ మిల్లుల్లో రూ.250 కోట్లకు పైగా కుంభకోణం జరిగి నప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని తెలిపారు. అధికారులు కూడా ఈ వ్యవహారంలో భాగస్వాములై ఉన్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తరలించడంలో విఫలమైందని విమర్శించారు. మంచిర్యాల నియోజకవర్గం లో వందలాది లారీల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్నదని, ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసి తమ ఆధీనంలోకి తీసుకుని, అనంతరం రైస్ మిల్లర్లకు అప్పగించాలని సూచించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇదే సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు పోలిశెట్టి తిరుపతి, మడిపల్లి సత్యం మాట్లాడుతూ, రైతులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు భవిష్యత్తులో నిలబడవని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించా లని డిమాండ్ చేశారు. రా రైస్ కారణంగా రైస్ మిల్లులకు లాభాలు తగ్గే పరిస్థితి ఉన్నదని, అధికారులు--రైస్ మిల్లర్ల మధ్య ఒప్పందం కుదరకపోవడంతో సమస్య మరింత క్లిష్టమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాశెట్టి నాగేశ్వరావు, తుల మధుసూదన్ రావు, పోలిశెట్టి తిరుపతి, మడిపల్లి సత్యం, గందె శ్రీనివాస్, దాస్య నాయక్ తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సీగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాంకు ఆత్మీయ సన్మానం



**మంచిర్యాల,28, ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కోటా ద్వారా ఎమ్మెల్సీగా నియమితులైన తెలంగాణ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేత ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంక టయ్య, కోదండరాంను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఆత్మీయంగా సన్మానించారు.ఈ సందర్భంగా గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో సబ్బండ వర్గాలు చేసిన పోరాటాలు చారిత్రాత్మకమని పేర్కొన్నారు. సుమారు 1200 మంది అమర వీరుల ఆత్మబలిదానాలతో సీమాంధ్రుల దోపిడీ వలస పాలనకు ముగింపు పలికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని అన్నారు.

అలాగే ప్రొఫెసర్ కోదండరాం గారికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కోదండరాం కు రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు.ఇదే సందర్భంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైళ్ల పాలై నష్టపోయిన ఉద్యమ కారులు, అమర వీరుల కుటుంబాలను గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. అందుకే ఉద్యమ కారులు, నిరుద్యోగులు ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించారన్నారు. 2023 ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎమ్మెల్సీ కోదండరాంను కోరారు. అలాగే తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు నిరాశ చెందకూడదు







- కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి) :** ఇంటర్మీడియట్ పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాశ చెందకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం సోఫీనగర్ కేజీబీవీలో ఇంటర్ పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన, పరీక్షల్లో ఫెయిల్ కావడం జీవితంలో అంతిమం కాదని, భయాన్ని విడనాడి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులంతా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజంలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని ప్రోత్సహించారు. పలు సబ్జెక్టులకు సంబంధించిన మెలుకువలను విద్యార్థులకు వివరించిన కలెక్టర్, ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ఆచరణాత్మక బోధన అందిస్తే విద్యార్థుల్లో విషయ అవగాహన మరింత పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, మండల విద్యాధికారి సిద్ది పద్మ, కేజీబివి ప్రత్యేక అధికారి సుజాత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి) :** పెట్రోల్, డీజిల్ సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై సంబంధిత అధికారులతో మంగళ వారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి, కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న పెట్రోల్ బంకుల వివరాలు, రోజువారీగా పెట్రోల్, డీజిల్ అమ్మకాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు తప్పనిసరిగా వచ్చిన స్టాక్, అమ్మిన స్టాక్, మిగిలిన స్టాక్ వివరాలు డైలీ స్టాక్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఎవరికి కూడా అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ ఇవ్వరాదన్నారు. పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణా, నిల్వ చేయకూడదన్నారు. కృత్రిమ కొరత సృష్టించరాదని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణా పై ప్రత్యేకంగా ఉంచాలన్నారు. జిల్లా ప్రజల అవసరాలను మేరకు పెట్రోల్, డీజిల్ సరఫరా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్, ఏఎస్పీ లు అజ్మీరా సంకేత్ కుమార్, సాయి కిరణ్, ఆర్డీవో రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, డిఎంహెచ్ఓ రాజేందర్, బీసీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొదట చదువు ఆపై వివాహం బాల్యవివాహాలపై ఉక్కు పాదం







ఎంపీడీవో శేఖర్

**నేరేడిగొండ, ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి :** బాలల భద్రతా వారోత్సవాలలో భాగంగా నేరేడిగొండ మండలంలోని సావర్గం మరియు గుత్పాల గ్రామాలలో మంగళవారం బాలల హక్కులు మరియు రక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్థులకు, కిషోర బాలికలకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.బాల్య వివాహం నేరం 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల బాలికల భవిష్యత్తు అంధకారమవుతుందని అధికారులు హెచ్చరించారు. "మొదట చదువు -- తరువాత వివాహం" అనే నినాదంతో బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల కలిగే ప్రాణాపాయం మరియు ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. పోక్సో (పి ఓ సి ఎస్ ఓ) చట్టంపై అవగాహన కల్పిస్తూ, ఏదైనా ఆపద కలిగితే బి1098బి లేదా బి181బి టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.

**పాల్గొన్న ప్రముఖులు :** ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్ మాట్లాడుతూ.. బాల్య వివాహ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ మంజుల, ఆర్థిక అక్షరాస్యత నిపుణులు గడ్డం నిఖిలేశ్వర్ రెడ్డి, ఐసీపీఎస్ సాంఘిక కార్యకర్త రవికాంత్ తదితరులు స్నేహ బృందాల కార్యకలాపాలు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, ఐకేపీ సీసీలు, వీవోలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, కిషోర బాలికలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుటుంబ గణన నమోదు సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

- జనాభా లెక్క సరిగా ఉంటేనే బడ్జెట్ సరిగా వస్తుంది వస్తుంది, బడ్జెట్ వస్తేనే అభివృద్ధి జరుగుతుంది
- జనాభా లెక్క --మన బాధ్యత.జనాభా లెక్క అన్నింటికీ మూలధారం ఆర్థిక వ్యవస్థ ముడిపడి ఉంటుంది:బి
- సమాచార హక్కు రక్షణ చట్టం 2005 డిస్టిక్ ప్రెసిడెంట్ వంగరి ప్రవీణ్:బి



**ఏప్రిల్ 28, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మం డలం బట్పల్లి గ్రామానికి చెందిన సమాచార హక్కు రక్షణ చట్టం బి2005, డిస్టిక్ ప్రెసిడెంట్ వంగరి ప్రవీణ్ పత్రికప్రకటనలో మాట్లాడు తూ... జిల్లా ప్రజలు కుటుంబ నమోదు సర్వేలో అధికారులకు స్పష్టంగా సమాచారం అం దించి పాల్గొనాలని సూచించారు. జనాభా లెక్క మన బాధ్యత లెక్క తెలిస్తేనే లక్ష్యం జనాభా లెక్క అన్నింటికి మూలధారం ఆర్థిక వ్యవస్థ పై ముడిపడి ఉంటుందని అన్నారు. జనాభా లెక్క సరిగా ఉంటేనే బడ్జెట్ సరిగా వస్తుందని బడ్జెట్ వస్తే అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. ఇక్కడ చెప్పిన ఎడ్యుకేట్ ఆగిటేడ్ ఆర్గనైజ్ లో 3 మాట ఇదే అని అన్నారు. మనమందరం కలిసి మన ఊరి లెక్క మనమే తేల్చాలని సూచించారు. ఒక చాలా ముఖ్యమైన విషయం గురించి తెలియ జేస్తూ జనాభా నమోదు. అదేనండి, సెన్సస్. ప్రభుత్వం వచ్చి లెక్క పెడుతుంది అని అనుకుంటాం. కానీ ఈ లెక్క మన లెక్క. మన బాధ్యత.

(1) జనాభా నమోదు అంటే ఏంటి? ఎందుకు

ఒక తండ్రికి 5 మంది పిల్లలు ఉంటే, అన్నం వండేటప్పుడు 5 మందికి సరిపడా వండుతాడు. 3 మందికి మాత్రమే వండితే ఇద్దరు పస్తు ఉంటారు. అలాగే, మన ఊరిలో 1000 మంది ఉంటే, ప్రభుత్వం 500 మందికే బడ్జెట్ ఇస్తే? స్కూల్ సగం మందికే, రేషన్ సగం మందికే, ఆసుపత్రి బెడ్లు సగం మందికే. మిగతా సగం మంది అన్యాయం అయిపోతారు.జనాభా లెక్క సరిగ్గా ఉంటేనే - బడ్జెట్ సరిగ్గా వస్తుంది. బడ్జెట్ వస్తేనే - అభివృద్ధి జరుగుతుంది.

(2)ఎందుకు స్వచ్ఛందంగా చేయాలి :

ప్రభుత్వ ఉద్యోగి వచ్చి లెక్కపెడతాడు. కానీ ఆయన మన ఊరి వాడు కాదు. ఆయనకు మన వాడ, వాడలు, గల్లీలు కాబట్టి తెలియవు సహకరించాలి గుడిసెలో ఉండే అవ్వ, బయట ఊర్లో కూలీకి వెళ్లిన అన్న, కొత్తగా పుట్టిన పాప - ఇవన్నీ లెక్కలోకి రాకపోవచ్చు.కానీ మనం - ఊరి బిడ్డలం. మనకు ప్రతి ఇల్లు తెలుసు. ప్రతి మనిషి తెలుసు. మనం స్వచ్ఛందంగా ముందుకు వస్తే, 100% నమోదు జరుగుతుంది. ఒక్కరూ మిగిలిపోరు.అంబేద్కర్ చెప్పిన "ఎడ్యుకేట్ , ఆగిటేట్ , ఆర్గనైజ్ " లో మూడో మాట ఇదే - ఆర్గనైజ్ . మనం కలిసి, మన ఊరి లెక్క మనమే తేల్చాలి.

**(3)స్వచ్ఛందంగా ఎలా చేయాలి? :** "పెన్ను తోనే పనులు" మోడల్(ఎ) మొదటి అడుగు - టీమ్ తయారు. ఊరిలో చదువుకున్న 10 మంది యువకులు, 5 మంది ఆడపడుచులు కలవండి. పేరు పెట్టుకోండి మీ గ్రామ పేరుతో "జన గణన సైన్యం".అని (బీ) రెండో అడుగు - ఇంటింటి సర్వే ఒక పేపర్, ఒక పెన్ను పట్టుకోండి. ప్రతి ఇంటికి వెళ్లి అడగండి, ఇంట్లో ఎంతమంది ? ఆడ, మగ ఎంతమంది ? 0-6 ఏళ్ల పిల్లలు ఎంతమంది ? చదువుకున్న వాళ్లు ఎంతమంది? ఏదైనా వైకల్యం ఉందా ? టాయిలెట్ ఉందా? మంచినీళ్లు ఉన్నాయా ?ఈ డేటా ప్రభుత్వానికి కాదు, ముందు మనకి కావాలి. మన ఊరి నిజమైన పరిస్థితి మనకు తెలియాలి.(సి) మూడో అడుగు - ప్రభుత్వానికి సహకారంసెన్సస్ అధికారి వచ్చినప్పుడు, మీ దగ్గర ఉన్న లిస్ట్ ఇవ్వండి. "సార్, మా ఊరిలో 247 ఇళ్లు, 1032 మంది ఉన్నారు. ఈ 5 ఇళ్లు శివారులో ఉన్నాయి,మిస్ అవ్వకండి" అని చెప్పండి. మీరు సహకరిస్తే,పని సులభంగా అవుతుంది. లెక్క సరిగ్గా అవుతుంది.

**స్వీయ నమోదు కార్యక్రమం వివరములు :**

**ప్రధాన జనాభా గణన (ఫీల్డ్ వర్క్):** 2026 మే 11- నుండి 2026జూన్ 9, వరకు ప్రతి ఒక్కరూ తప్పకుండాపాల్గొనాలని, ముందుగా స్వీయ నమోదు చేసుకుంటే, తర్వాత ఫీల్డ్ వర్క్ మరింత సులభం అవుతుంది.

**(4).తప్పుడు లెక్క వల్ల నష్టం ఏంతో తెలుసుకో :** మన తెలంగాణ ఉద్యమం ఎందుకు వచ్చిందో తెలుసా? మన లెక్క తక్కువ చూపించారు. మన నిధులు తక్కువ ఇచ్చారు.మన ఊరి జనాభా 1000 ఉండి, 700 అని రాస్తే, 300 మంది బడ్జెట్ గల్లంతు. ఆ 300 మంది పిల్లలకు స్కూల్ లేదు, స్కాలర్‌షిప్ లేదు.తప్పుడు లెక్క - మన భవిష్యత్తుకు ఉరి తాడు.


**(5) ఇది దేశభక్తి ఎలా అవుతుంది :** బార్డర్‌లో నిలబడి తుపాకీ పట్టుకోవడమే దేశభక్తి కాదు. మీ ఊరి సరైన లెక్క ప్రభుత్వానికి ఇవ్వడం కూడా దేశభక్తే. ఎందుకంటే ఆ లెక్కతోనే పార్లమెంట్‌లో మనకు కేటాయించే సీట్లు నిర్ణయించబడుతాయి . ఆ లెక్కతోనే రేషన్ బియ్యం వస్తుంది. ఆ లెక్కతోనే కొత్త పి.హెచ్.సి వస్తుంది.సరిహద్దు కాపాడే సైనికుడు ఎంత ముఖ్యమో సరైన లెక్క చెప్పే పౌరుడు అంతే ముఖ్యం.లెక్క తప్పితే, మన బిడ్డల భవిష్యత్తు మెడకుఇదే ఉరి ముగింపు గా సోదరులారా ఈసారి జనాభా నమోదు కార్య క్రమం వస్తేమాకెందుకులే" అనుకోవద్దు.మీ ఇంటి తలుపు తీసి, చిరునవ్వు తో ఆహ్వానించండి. సరైన సమాచారం ఇవ్వండి.


మీ చుట్టుపక్కల చదువు రాని వాళ్లకి సహాయం చేయండి. " నీ పేరు, వయసు కరెక్ట్‌గా చెప్పు" అని దగ్గరుండి రాయించుకోవాలని,

**గుర్తుంచుకోండి:** మనం లెక్కలోకి రాకపోతే, మనం పథకాల్లోకి రాము. మనం పథకాల్లోకి రాకపోతే, మన బిడ్డల భవిష్యత్తు ఉండదు.అందుకే నేను అంటాను జన గణన అంటే జన జీవన గణన. అది మీ గణన. మన గణన. స్వచ్ఛందంగా పాల్గొనండి,మన ఊరిని అభివృద్ధి చేసుకొద్దాం, మన దేశాన్ని గెలిపిద్దాం.

**చదువుకోండి.** ప్రశ్నించండి లెక్కలో నమోదు చేసుకో వాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో చైల్డ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ "చైల్డ్ సేఫ్టీ వీక్"





**మంచిర్యాల, 28, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మంచిర్యాలలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చైల్డ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ వారి "చైల్డ్ సేఫ్టీ వీక్" కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, సిఐ ప్రమోద్, ఎస్ఐ దామోదర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి సరిత, స్థానిక కార్పొరేటర్ సత్యవతి, మెడికల్ ఆఫీసర్ అశోక్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు టీనేజ్ వయసులో ఉండే ఆకర్షణలు మరియు స్వీయ భద్రతపై తగు జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. బాల్య వివాహాలు, బాలలపై వేధింపుల నిరోధానికి విస్తృత అవగాహన కల్పించారు. ఆడపిల్లల భద్రత కోసం అవసరమైన న్యాయ సలహాలు, కౌన్సిలింగ్, సహాయ సేవలు అందు బాటులో ఉన్నాయని చైల్డ్ డిపార్ట్మెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అనూష, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నీటి సమస్య తలెత్తకుండా నిరంతర కృషి

- సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న



**లోకేశ్వరం ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి) :** వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని చెడిపోయిన మోటార్లను వెంటనే చేయించి నీటి సరఫరా చేస్తున్నామని అబ్దుల్లా పూర్ గ్రామ సర్పంచ్ దడిగే జయలలిత భోజన అన్నారు మంగళవారం రోజున మల్లయ్య ఆలయ సమీపంలో ఉన్న మోటారు చెడిపోవడం తో వేసవి కాలంలో నీటి సమస్య తలెత్తకుండా నివారణ చర్యలో భాగంగా ఈరోజు రిపేరు చేయించి బిగించామని ఆమె తెలిపారు గ్రామంలో ఎక్కడైనా చేతి పంపులు గాని సింగిల్ ఫేస్ మోటర్లు గాని చెడిపోతే వెంటనే చేయిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

## నూతన కలెక్టర్ భవేష్ మిశ్రాను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ భవేష్ మిశ్రాను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్, ఈరోజు కలెక్టర్ కార్యాలయంలోని వారి ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు మల్లేష్, సమ్మయ్య, ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## వడదెబ్బపై అవగాహన కార్యక్రమం

**మంచిర్యాలరూరల్ ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ కలెక్టర్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ, డీహైడ్రేషన్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు ఎక్కువగా నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ తీసుకోవాలని, మధ్యాహ్న సమయంలో బయట తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వడదెబ్బ తగిలిన వారికి వెంటనే చల్లని ప్రదేశంలో ఉంచి ప్రాథమిక చికిత్స అందించి, అవసరమైతే 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.పోస్టర్లు,కరపత్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు.

## సింగరేణిలో ఈ అండ్ ఎం అధికారుల బదిలీలు

**మంచిర్యాల, 28, ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో ఈ అండ్ ఎం (ఈ అండ్ ఎం) విభాగానికి చెందిన అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై కార్యాలయ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెల్ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం, బదిలీ అయినా అధికారులను తక్షణమే కొత్త స్థానాలకు బదిలీ చేస్తూ ఆదేశించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం కె. యాదయ్యను అడ్రియాల ప్రాజెక్టు (ఏపీఏ) ఏరియా ఇంజనీర్ పదవి నుంచి కార్పొరేట్‌లోని యూజీ మైన్స్, జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) కార్యాలయానికి బదిలీ చేశారు. కె. రామ్మోహన్‌ను రామగుండం-1 (ఆర్ జి-1) ఏరియా ఇంజనీర్ బాధ్యతల నుంచి సెంట్రల్ వర్క్‌షాప్, కార్పొరేట్‌కు మార్చారు. ఎం.ఎర్రన్నను భూపాలపల్లి (బిహెచ్పిఎల్) ఏరియా ఇంజనీర్ నుంచి ఏపీఎచ్ఎమ్ ఈఎల్, విజయవాడకు పోస్టింగ్ ఇచ్చారు. కె.సూర్య నారాయణ రాజును కేజీఎం ఏరియా ఇంజనీర్ స్థానం నుంచి పీసీఎస్, ఎస్టీపీపీకి బదిలీ చేశారు. అలాగే పి. కృష్ణమోహన్‌ను కార్పొరేట్‌లోని జనరల్ మేనేజర్ (ఎంపీ) కార్యాలయం నుంచి టెక్నికల్ సర్వీసెస్ విభాగానికి మార్చగా, ఎస్.వి.మురళీధర్ రాజును సోలార్ ఎనర్జీ విభాగం నుంచి విజిలెన్స్ విభాగానికి బదిలీ చేశారు. వి.వి. సుధాకర్ రెడ్డిని రామగుండం-3 (ఆర్ జి-3) ఏరియా ఇంజనీర్ స్థానం నుంచి ఎస్టీపీపీకు పోస్టింగ్ ఇచ్చారు. ఇక జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) విజిలెన్స్‌గా ఉన్న పి.రాజీవ్ కుమార్‌ను డైరెక్టర్ (ఈ అండ్ ఎం) కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బదిలీలతో సంబంధిత అధికారుల వేతనం, గ్రేడ్‌లో ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. అధికారులు మే 9, 2026లోపు ప్రస్తుత స్థానాల నుంచి రిలీవ్ అయి, కొత్త పోస్టింగ్‌లలో చేరాలని ఆదేశించారు. పి.రాజీవ్ కుమార్ మే 16, 2026న బాధ్యతలు అప్పగించి రిలీవ్ కావాల్సి ఉంటుంది. జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) ఓసీపీలు సంబంధిత అధికారుల రిలీవ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నారు.

## విధుల్లో నిబద్ధతకు గుర్తింపుగా డి.ఎస్.పి గిరిబాబుకు ఘన వీడ్కోలు

- జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సన్మాన కార్యక్రమం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో) ఇటీవల జరిగిన డి.ఎస్.పి స్థాయి బదిలీలలో భాగంగా జడ్చర్ల డీటీసీ డి.ఎస్.పిగా విధులు నిర్వహిస్తున్న గిరిబాబు వనపర్తి జిల్లా వనపర్తి సబ్



డివిజన్ డి.ఎస్.పిగా బదిలీ అయిన సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘన వీడ్కోలు సమావేశం నిర్వహించారు.
జిల్లా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ గిరిబాబు సేవలను కొనియాడుతూ, తన విధుల్లో నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారని అభినందించారు. కొత్త బాధ్యతల్లో కూడా అదే కృషితో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గిరిబాబుకు శాలువా, మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్.పి రమణా రెడ్డి, ఎస్పీ సీసీ రామ్ రెడ్డి, ఆర్ఐ కృష్ణయ్యతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనగణనలో పారదర్శకతకు ప్రాధాన్యం: అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి): జనగణన పనులు ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహిస్తూ ప్రతి కుటుంబ వివరాలను సరైన రీతిలో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ ఆదేశించారు. మంగళవారం గోపాలపేటలోని జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్‌లో నిర్వహించిన జనగణన



శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసీల్దార్‌లతో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని సమీక్షించారు. శిక్షణలో భాగంగా ఎన్యూమరేటర్లకు అందిస్తున్న మార్గదర్శకాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యంగా డిజిటల్ జనగణన విధానంపై అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహనతో పని చేయాలని సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, డిజిటల్ విధానాన్ని సద్వినియోగం చేసుకొని వేగవంతంగా, సమగ్రంగా జనగణన పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఓ హరికృష్ణ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేషన్ పనితీరుపై డీఎస్పీ సమీక్ష

- కేసుల పరిష్కారంలో వేగం పెంచాలని ఆదేశం

మహమ్మదాబాద్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి ) మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు మంగళవారం సందర్శించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ దర్యాప్తుల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేసుల పరిష్కారంలో వేగం



పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అలాగే స్టేషన్ పరిసరాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది పనితీరును ప్రశంసిస్తూ, ఇంకా సమర్థంగా పనిచేయాలని డీఎస్పీ సూచించారు. ప్రజల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి నారాయణ పేట మండలం సింగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సీ.హెచ్.ప్రియాంక పరిశీలించారు. కేంద్రానికి ఇంతవరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చిందని, తేమ శాతం సరిగ్గా ఉంటుందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని ఆమె చెక్ చేశారు. నిన్న సాయంత్రం కురిసిన తేలిక పాటి వర్షానికి కేంద్రంలోని ధ్యానం ఏమైనా తడిసిందా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని, ఇంకా అవరమైన వాటి కోసం ఇండెంట్లు పెట్టి తెప్పించుకోవాలని ఆమె సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలింప చేయాలన్నారు. ఒకరిద్దరు రైతులతో మాట్లాడి కేంద్రానికి ఎప్పుడు వచ్చారు ? ఎన్ని బస్తాల ధ్యానం తీసుకువచ్చారని వాకబు చేశారు. కేంద్రంలో కొనుగోలు చేసిన సన్న రకం, దొడ్డు రకం వడ్లను వేరువేరుగా నిల్వ చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు , కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను ఆయా మిల్లులకు తరలించే ప్రక్రియ గురించి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీవో ఎన్. ప్రసాద్ రావు, అసిస్టెంట్ డీసీవో ఆంజనేయులు, సివిల్ సప్లై అధికారి సైదులు, స్థానిక సింగిల్ విండో కార్యాలయ సీ.వో. పళ్ళ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో నిర్వహించనున్న నీట్ పరీక్షను ఎలాంటి చిన్న తప్పిదం లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా





కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.మే 3న జరగనున్న నీట్ పరీక్ష ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 936 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు.జిల్లా కేంద్రంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,గత సంవత్సరం మాదిరిగానే పరీక్షలను సజావుగా నిర్వహించాలని సూచించారు.అభ్యర్థులు హాల్ టికెట్‌లోని సూచనలు,నిబంధనలను పూర్తిగా చదివి వాటిని తప్పకుండా పాటించాలని కోరారు.పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు,సిబ్బందికి గుర్తింపు కార్డులు తప్పని సరిగా ఇవ్వాలని తెలిపారు.ప్రతి కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ (సిఎస్), అబ్జర్వర్లు,ఇతర సిబ్బందితో పాటు తహసిల్దార్ స్థాయి అధికారులు,ఎస్సై,ఒక గన్‌మన్,నలుగురు కానిస్టేబుళ్లతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 144 అమలు చేసి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సూచించారు.జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా,సీసీ కెమెరాలు,తాగునీరు,పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని ఆదేశించారు.అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు.దివ్యాంగ అభ్యర్థుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రాథమిక వైద్య సదుపాయాలు, అంబులెన్స్,ఫైర్ సర్వీసు వాహనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఎంతో ప్రాధాన్యత కలిగిన నీట్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,అదనపు ఎస్పీ శంకర్,ఆర్డీవో శ్రీనివాసరావు,నీట్ సిటీ కోఆర్డినేటర్ దేవేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## "ధాన్యం కొనుగోలు లో వైఫల్యం... రైతులను దళారుల దయకు వదిలేసిన ప్రభుత్వం : శ్రీనివాస్ గౌడ్"

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమావేశమై రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఎస్ఐఆర్ సర్వే సమయంలో బూత్ లెవల్ ఏజెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పదిహేను రోజులుగా రైతులు వడ్లు కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనలేదని ఆరోపించారు. గతంలో రైతులు తమ వడ్లను నేరుగా మిల్లులకు తరలించే అవకాశం ఉండేదని, ఇప్పుడు మాత్రం కొనుగోలు కేంద్రాలకే పరిమితం చేయడం సరైంది కాదన్నారు. 500 బస్తాలు నింపి లారీల ద్వారా మిల్లులకు పంపాలనే నిబంధనను తొలగించి, రైతులకు అనువుగా ప్రత్యక్షంగా మిల్లులకు పంపించే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్లను తూర్పార పట్టాలనే కొత్త నిబంధనతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కూలీలు దొరకకపోవడం వల్ల సమస్యలు పెరిగాయని చెప్పారు. ఒకవేళ తూర్పార పట్టి ఇచ్చినా మిల్లులు మళ్లీ తరుగు తీస్తుండటంతో రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. సొసైటీలు, ఐకేపీ సిబ్బంది కూడా ఈ విధానంలో కొనుగోలు చేయలేమని చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయకుండా రైతులను ప్రైవేట్ దళారుల వద్దకు మళ్లించే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందని వడ్లు కొనడం లేదని విమర్శించారు. దళారుల చేతుల్లో రైతులు రూ.300 నుంచి రూ.800



వరకు తక్కువ ధరకు అమ్మకాలు చేస్తున్నారని, వానలు, ఎండలతో నష్టపోయిన రైతులకు గిట్టుబాటు ధర కూడా దక్కడం లేదన్నారు. రైతుబంధు, యూరియా, కరెంటు సరఫరా విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు మోటార్ల వద్దే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతుండగా రైతులు స్వంతంగా టార్పాలిన్ కవర్లు కొనుగోలు చేసి కాపాడుకునే పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇలాంటి దుస్థితి ఎప్పుడూ చూడలేదని, వెంటనే ధాన్యం కొనుగోలు చేయకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రైతుల తరపున ప్రభుత్వం పై ఒత్తిడి పెంచుతామని తెలిపారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే రైతులను కంటికి రెప్పలా కాపాడుతామని, గతంలో సమయానికి రైతుబంధు, కొనుగోలు కేంద్రాలు, నాణ్యమైన కరెంటు, ఎరువులు అందుబాటులో ఉంచామని గుర్తుచేశారు. అలాగే ఎస్ఐఆర్ సర్వే విషయంలో ఇతర రాష్ట్రాల్లో లక్షల్లో ఓట్లు తొలగించబడిన నేపథ్యంలో గ్రామ స్థాయిలో బీఆర్ఎస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మాజీ ఎంపీపీ బాలరాజు, మాజీ జడ్పీటీసీ నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నిర్వీర్యం... ప్రజల పక్షాన కాంగ్రెస్ బలమైన శక్తి గా నిలిచింది : యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో) బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకున్నప్పటికీ ప్రజల్లో తన ప్రభావాన్ని కోల్పోయిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై స్ట్రోలింగ్ పాయింట్స్‌గా వ్యాఖ్యలు చేశారు.
బీఆర్ఎస్‌కు 25 సంవత్సరాల ప్రస్థానం ఒక ప్రాంతీయ పార్టీకి మైలురాయేనని పేర్కొన్న ఆయన, ఈ సందర్భంగా గ్రామాలు, వాడల్లో కార్యకర్తలు సంబరాలు జరుపుకోవాల్సి ఉండగా, కేవలం పార్టీ కార్యాలయంలో తూతూ మంత్రంగా కార్యక్రమం నిర్వహించడం బాధాకరమన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సోషల్ మీడియాలో కాలక్షేపం చేస్తూ ఉండటం, కవిత లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం లేకపోవడం బీఆర్ఎస్ బలహీనతను చూపుతోందన్నారు. కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చి వ్యవస్థ నిర్వీర్యమైందని మాట్లాడటం విచిత్రమని, ఆయన పాలనలో ధరణి పోర్టల్ ద్వారా లక్షలాది రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి, పోలీసులను పార్టీ కార్యకర్తల్లా ఉపయోగించారని విమర్శించారు. ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేకపోయారని, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను తమ




ప్రభుత్వం తక్కువ సమయంలోనే పరిష్కరించిందని, గతంలో బీఆర్ఎస్ పాలనలో 57 రోజుల సమ్మె జరిగి 30 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని తిరిగి గాడిలో పెట్టామని, బస్సుల కొనుగోలు, కొత్త డిపోల అభివృద్ధిలో వేగంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. విద్యా రంగాన్ని బీఆర్ఎస్ పాలన దెబ్బతీసిందని, తమ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యంతో లక్షలాది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తోందన్నారు. ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.
రుణమాఫీ విషయంలో తమ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లోనే 25 లక్షల కుటుంబాలకు ఉపశమనం కలిగించిందని, రైతు భరోసా, బోనస్ అందించామని తెలిపారు. కేసీఆర్ అధికారం కోసం మాత్రమే బయటకు వస్తారని, ప్రజల సమస్యలపై ఆయనకు ఆసక్తి లేదని విమర్శించారు. బీజేపీ–బీఆర్ఎస్ కూటమి రూపుదిద్దుకుంటోందని ఆరోపిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి అప్పగించినా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. ఒకవైపు బీజేపీ–బీఆర్ఎస్ కూటమి ఉంటే, మరోవైపు ప్రజల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## డిజిటల్ స్వీయ గణనను వినియోగించుకోండి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపు

గద్వాల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి): జనగణన ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో స్వీయ నమోదు (సెల్ఫ్ ఇనుమురేషన్) చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా తన వివరాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జనగణన ప్రక్రియను సులభతరం చేయడం,పారదర్శకత పెంపొందించడం కోసం ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన విధానాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు.ప్రజలు తమ వ్యక్తిగత,కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు.ఈ నెల 26 నుంచి మే 10 వరకు స్వీయ నమోదు చేసుకునే అవకాశం ఉందని,కేవలం 15 నిమిషాల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు.వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి (ఎస్ ఈ ఐ డి) జారీ అవుతుందని తెలిపారు.మే 11 నుంచి జూన్ 9 వరకు ఫీల్డ్ ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లే సమయంలో ఆ ఐడి నంబర్‌ను తెలియజేయాలని సూచించారు.ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకున్న వారు ధృవీకరణ సమయంలో ఇంట్లో ఉండాల్సిన అవసరం ఉండదని,ఎన్యుమరేటర్లు ఎస్ ఈ ఐ డి



ద్వారా వివరాలను పరిశీలించి ధృవీకరిస్తారని వివరించారు.ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు,విద్యార్థులు,వలస కార్మికులు వంటి వారికి ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు.అయితే స్వీయ గణనలో ఖచ్చితమైన చిరునామా,సరైన వివరాలు నమోదు చేయడం ఎంతో కీలకమని,వీటి ఆధారంగానే తదుపరి ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.ప్రతి పౌరుడి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు.సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు,సమగ్ర అభివృద్ధికి జనగణన ఎంతో ముఖ్యమని పేర్కొంటూ,జిల్లాలోని ప్రతి ఒక్కరూ డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక శాఖ అధికారి పాపయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంధన సరఫరా నిరంతరం కొనసాగాలి

- అధికారులకు అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి): జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కొత్తకోట తహసిల్దార్ కార్యాలయం నుంచి నిర్వహించిన వెబ్‌ఎక్స్ సమావేశంలో జిల్లాలో ఇంధన లభ్యతపై తహసీల్దార్లు, ఇంధన అవుట్‌లెట్ డీలర్లు, ఎస్‌ఓలు, సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ



సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ అవసరాలు, రవాణా, అత్యవసర సేవలకు ఎలాంటి ఇంధన కొరత రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పెట్రోల్ బంకుల్లో తగిన నిల్వలు ఉండేలా పర్యవేక్షణను బలోపేతం చేయాలని, రోజువారీ విక్రయాలు, నిల్వలను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించే చర్యలను తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి అనవసరంగా వాహనాలు వచ్చి ఇంధనం వినియోగించకుండా చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలని సూచించారు. ప్రజల్లో అపోహలు నివారించేందుకు మీడియా ద్వారా సరైన సమాచారాన్ని అందించాలని పేర్కొంటూ, జిల్లాలో ఇంధన సరఫరా సజావుగా కొనసాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి ఈవోగా పురందర్ కుమార్



ఎర్రవల్లి ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి): ఎర్రవల్లి మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ బీచుపల్లి ఆంజనేయస్వామి దేవాలయం ఈవో గా జమ్ములమ్మ పరశురామ స్వామి దేవస్థానం ఈవో పురందర కుమార్ అదనపు బాధ్యతలు మంగళవారం స్వీకరించారు.ఈ సందర్భంగా దేవాలయంలో పూజలు నిర్వహించి సిబ్బంది ద్వారా వివరాలు తెలుసుకున్నారు.

## "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"కార్యక్రమంతో రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన

మల్దకల్ ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అవగాహన కార్యక్రమాన్ని మల్దకల్ గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వీరప్ప మాట్లాడుతూ,రైతులు,శాస్త్రవేత్తలు,వ్యవసాయ శాఖ మధ్య అనుసంధానం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను రైతులకు చేరవేసి పంటల





దిగుబడులు,ఆదాయం పెంపునకు ఇది దోహదపడుతుందని వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.బి.ప్రశాంత్ మాట్లాడుతూ,తక్కువ యూరియా వినియోగం,పంట మార్పిడి విధానాలు,మార్కెట్‌లో గిరాకీ ఉన్న పంటల సాగుపై రైతులకు సూచనలు ఇచ్చారు.మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించగా,ప్రోగ్రాం అసిస్టెంట్ ప్రవీణ్ మినుములు,కందుల పంటలలో వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన రకాల ద్వారా నాణ్యమైన విత్తనోత్పత్తి చేసి ఆదాయం పెంచుకోవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపరచడం,మానవ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం,ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం,రసాయన వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు,పాలెం శాస్త్రవేత్తల బృందం, ప్రజాప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ పీజీ గ్యాస్ సిలిండర్ల మార్కులు మే 1 నుంచి కొత్త రూల్స్

కొల్లాపూర్ ఏప్రిల్ 28 ప్రజా కొల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో ఉన్న గ్రామాలకు డెలివరీ అవుతున్న గ్యాస్ సిలిండర్లు కొత్త నివేదిక రూల్స్ కేంద్ర ప్రభుత్వం త్వరలోనే నిర్ణయిస్తుందని సమాచారం ఉన్నది. పట్టణాలలో సిలిండర్లు వాడే వినియోగదారులు బుకింగ్ చేసుకోవడానికి కనీసం 25 రోజులు ఉంటుందన్న సమాచారం. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో సిలిండర్లు బుకింగ్ చేసుకోవడానికి 45 రోజులుగా ఉంటుందని తెలుస్తున్న సమాచారం. ఒక బుకింగ్ కు మరో బుకింగ్స్ మధ్య కనీసం 25 రోజులు లేత 45 రోజుల సమయం ఉంటుందని కేంద్ర ప్రభుత్వం సమాచారం. సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత ఓటిపి గ్యాస్ డెలివరీ సమయంలో ఓటిపి కచ్చితంగా అవసరం లేని యెడల ఈ గ్యాస్ బుకింగ్ డెలివరీ కాదని కేంద్ర ప్రభుత్వం సమాచారం. ఆధారిక ప్రమాణీకరణ ఇకపై శాశ్వతం కానున్నది సిలిండర్ మల్లింపును ఆన్లైన్ బుకింగ్ ప్రస్తుతం 98 శాతం బుక్కులు ఆన్లైన్ ద్వారానే జరుగుతుండగా భావించిన కేంద్ర ప్రభుత్వం మే నెల నుండి జనవరి వ్యవస్థ మరింత డిజిటలైజ్ చేస్తున్నారు పని ఈ విధానాన్ని కొత్తగా అమలు చేస్తున్నట్లు సమాచారం, ఇకపై గ్రామాలలో పట్టణాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండి గ్యాస్ బుకింగ్ ను సరైన టైంలో బుకింగ్ చేసుకుని వీలైనంత త్వరగా సిలిండర్ డెలివరీ వచ్చే విధంగా వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వ సమాచారం.

## కళ్యాణ లక్ష్మి చెక్కు అందుచేత

ఆలేరు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన పరీషా లక్ష్మికి కళ్యాణ లక్ష్మి చెక్కు మంజూరు కావడంతో



మంగళవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్ లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరం నగరం సర్పంచ్ కంపరాజు వెంకటేశ్వరరాజు, మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మండల నాయకులు కాంతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ కోదండ రామ్ ను సన్మానించిన దామరోజు వీరాచారి

మోత్కూరు, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి): ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాం ను తెలంగాణ ఉద్యమ కారులు దామరోజు వీరాచారి మంగళవారం ఉద్యమ



కారులతో కలిసి హైదరాబాదులోని ఆయన కార్యాలయానికి వెళ్లి శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. మల్కాజిగిరి తెలంగాణ ఉద్యమ నాయకులు బంగారు మల్లేష్ చారి, శ్రీనివాస్, కిరణ్ కుమార్ రావు, ఆలకుంట్ల కృష్ణ, కీర్తి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు గురించి, తెలంగాణ ఉద్యమ కారుల గురించి, మీ గురించి నేను ప్రస్తావిస్తాననీ కోదండరాం హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరలో కమిటీ వేయబోతున్నట్టు తెలిపారు. కమిటీల విధి విధానాలు కచ్చితంగా వస్తాయని, దానికి అనుకూలంగా ఉద్యమకారులు అందరు కలిసికట్టుగా ఉండాలని, కలిసి ఉంటేనే ఏదైనా సాధించగలమని, సంఘాలను పక్కన పెట్టి ఉద్యమకారులు అందరూ ఏకం కావాలని ఎమ్మెల్సీ కోదండరాం తమకు సూచనలు చేసినట్లు వీరాచారి తెలిపారు.

## బాలికల భద్రతపై చైతన్య సదస్సు

కొండమల్లేపల్లి,ఏప్రిల్ 28,(ప్రజాజ్యోతి):
నేటి వ: కిశోర బాలికల భద్రత, రక్షణపై గ్రామ పంచాయతీ పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ యుగేందర్ రెడ్డి



ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 14–18 సంవత్సరాల బాలికలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.బాలికల్లో జరిగే శారీరక మార్పులు, సామాజిక మాధ్యమాల ప్రభావం, దుష్పరిణామాలు, బాల్య వివాహాల ప్రమాదాలపై నిపుణులు వివరించారు. సహాయ కేంద్రాల ఫోన్ నంబర్ల వినియోగం, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.అనాధ బాలికలకు ప్రవేశ పరీక్షలు లేకుండా దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా కళాశాలలో ఉచిత ప్రవేశాల అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు. బాలికలు సంఘాలుగా ఏర్పడి తమ సమస్యలను సమూహంగా ఎదుర్కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యుగేందర్ రెడ్డి, బాలల అభివృద్ధి ప్రాజెక్టు అధికారి ఎం.డి. ఖతీజా, మండల ప్రాజెక్టు నిర్వహణ అధికారి వి. యాదయ్య, అంగన్వాడీ పర్యవేక్షకురాలు రాజేశ్వరి, సమాజ సమన్వయ కర్త రాజేశ్వరి, గ్రామ సంస్థల సహాయకులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన గణనను సమర్థవం తంగా నిర్వహించాలి


మోత్కూరు, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):
జనగణనను సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు జిల్లా కలెక్టర్ భాస్కరరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న జనగణనలో భాగంగా ఇండ్ల జాబితా సేకరణకు నియమితులైన సిబ్బందికి మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో నిర్వహిస్తున్న రెండవ రోజు మంగళవారం శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించే ఎన్యుమరేటర్లు, పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించే సూపర్వైజర్లకు విధి విధానాలపై అవగాహన కల్పించారు. మోత్కూరు మున్సిపాలిటీ లో సర్వే ను సమర్థవంతంగా నిర్వహించేందుకు మున్సిపాలిటీ పరిధిలో 37 మంది ఎన్యుమరేటర్లు, 7 మంది సూపర్ వైజర్ లను నియమించారు. వీరికి మాస్టర్ ట్రైనర్లు జి. మల్లేశం, అశోక్ శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కే. సతీష్ కుమార్, మేనేజర్ ప్రభాకర్ , ఈఈ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న ఇసుక లారీ, టిప్పర్

మోత్కూరు, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):
మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో వలిగొండ తొర్రూరు ప్రధాన రహదారిపై ఇసుక లారీ టిప్పర్ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. ఈ సంఘటనలో రెండు వాహనాల డ్రైవర్లకు స్వల్ప గాయాలయ్యాయి. తృటిలో



ప్రాణాపాయం తప్పింది. గాయపడిన డ్రైవర్లను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఉండి ఎదురుగా వస్తున్న టిప్పర్ ను ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ప్రమాదంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లారీ, టిప్పర్ ముందు భాగాలు దెబ్బతిన్నాయి. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలు సర్వీసు రోడ్ల ద్వారా వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గురైన లారీలను ప్రధాన రహదారిపై నుండి తొలగించారు. లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో పెద్ద శబ్దం రాగా గ్రామస్తులు ఒకింత భయాందోళనకు గురయ్యారు. ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కలం యోధుడికి... కన్నీటి నివాళి...!

- డిప్యూటీ సి ఎం భట్టి సిపి ఆర్ ఓ, సీనియర్ జర్నలిస్ట్ మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి,
- 5లక్షలు ఇచ్చి...ఆదుకుంటామని భరోసా కల్పించిన నేతలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 28,( ప్రజాజ్యోతి ): విద్యార్థి సంఘం నాయకుడిగా... సీనియర్ జర్నలిస్టుగా ప్రముఖ పత్రికల్లో విశేషమైన సేవలు అందించి... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వద్ద సి పి ఆర్ ఓ గా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో హఠాన్మరణం చెందిన మిర్యాలగూడకు చెందిన మారబోయిన మధుసూదన్ పార్థివ దేహానికి మంగళవారం రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ), డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేతలతో కలిసి సందర్శించి, మధు భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన మధుసూదన్ పార్థివదేహాన్ని మిర్యాలగూడ పట్టణంలోని



అశోక్ నగర్ లో ఉన్న ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. మధుసూదన్ మరణ వార్త విన్న మంత్రి కోమటిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మిర్యాలగూడ కు చేరుకున్న మంత్రి, నేతలు మధుసూదన్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మనో ధైర్యాన్ని కోల్పో వద్దంటూ ధైర్యం చెప్పారు. తక్షణ సహాయంగా కుటుంబ సభ్యులకు ఐదు లక్షల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు . ప్రభుత్వపరంగా మధుసూదన్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన జర్నలిస్ట్ మధుసూదన్ అని అన్నారు. విద్యార్థి దశ నుండే సమస్యల పట్ల పోరాడిన మధుసూదన్, జర్నలిస్టుగా ఈనాడు, ఆంధ్రజ్యోతి వంటి ప్రముఖ పత్రికలలో తన సేవలను కొనసాగించారన్నారు. నిబద్ధతతో కూడిన వార్తలను అందించడంలో మధుసూదన్ ముందున్నారన్నారు. నల్లగొండలో పనిచేసినప్పుడు తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం జర్నలిజం రంగానికి, వ్యక్తిగతంగా తమకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మధుసూదన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థించారు. ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాస్, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, సత్యం లు మధుసూదన్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని కన్నీటిపర్యంతమయ్యారు. మంచి పాత్రికేయ మిత్రుడ్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

మండలి చైర్మన్ గుత్తా పరామర్శ :- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మధుసూదన్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. విలువలతో కూడిన జర్నలిస్ట్ గా మధుసూదన్ నిబద్ధతతో పని చేశారని, నల్లగొండలో పనిచేసినప్పుడు మధు తో ఉన్న తన అనుబంధాన్ని గుర్తుచేసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు ఇవ్వాలి

### కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

ఆలేరు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)
అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇళ్లస్థలాలు పెన్షన్లు వెంటనే ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు.మంగళవారం సిపిఎం ఆలేరు మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ మండలంలో సిపిఎం పోరుబాట సందర్భంగా గ్రామాలు, పట్టణంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజా సమస్యలను అధ్యయనం చేయడం జరిగిందని ప్రజలకు సంబంధించిన వ్యక్తిగత సమస్యలు అదేవిధంగా మౌలిక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సమస్యలపై అధ్యయనం చేయడం జరిగిందని ఈ సందర్భంగా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నేడు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేస్తున్నామని అన్నారు మండలంలో అనేకమంది పేదలు ఇండ్లు లేక అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నారని అదేవిధంగా చాలీచాలని ఇంటిలో సమస్యలతో జీవనం సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికలకు ముందు అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందని వాటిని నెరవేర్చడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని వెంటనే అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అనేక సంవత్సరాలుగా పెన్షన్లు లేకపోవడం వలన వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ బీడీ కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే అర్హత కలిగిన పేదలందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మౌలిక వసతులు కల్పించడం లో కూడా ప్రభుత్వం విఫలమైందని మండలంలో అనేక గ్రామాలు రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అనేక చోట్ల గుంతల మయమైన రోడ్లతో ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా మండలంలో ఆలేరు మున్సిపాలిటీ నుండి శర్భనాపురం, మంతపురి లాంటి గ్రామాలకు వెళ్లాలంటే ఈదుల వాగు పై లో లెవెల్ బ్రిడ్జిలు ఉండడం వలన వర్షాకాలంలో ఇతర గ్రామాలతో రోడ్డు మార్గం తెగిపోతుందని వెంటనే ఈదుల వాగు, పిలిగి వాగులపై హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు .ఆలేరు పట్టణ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఆలేరు పెద్దవాగు పై బ్రిడ్జిని వేల్పు చేయాలని ఈ బ్రిడ్జి ప్రమాదకరంగా ఉండడం వలన వివిధ గ్రామాల నుండి ఆలేరు పట్టణ వచ్చే ప్రజలకు ప్రాణ సంకటనగా ఉందని ఆలేరు పట్టణం నుండి ప్రభుత్వ ఆసుపత్రికి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లాలంటే ఈ బ్రిడ్జి దాటడం ప్రాణ సంకటంగా మారిందని ఇక్కడ ప్రమాదాలు జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయారని చాలామంది వికలాంగులు మారినారని అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు వెంటనే ఆలేరు పెద్దవాగుపై బ్రిడ్జిని వెడల్పు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆలేరు లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి హోదాను పెంచి వంద పడకలతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని ఇక్కడి ప్రాంత ప్రజలకు సరిపోయే విధంగా ఈ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు



అందించలేకపోతుందని దాని స్థాయిని పెంచడం వలన ఈ ప్రాంతంలో ఉండే ప్రజల వైద్య అవసరాలు తీసే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ప్రజలు
ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక తహసిల్దార్ గారికి మెమోరాండం ఇచ్చారు భవిష్యత్తులో ప్రజల సమస్యలు పరిష్కారం కాకుంటే ప్రజలందరినీ సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన
ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ ,సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ,లావుడియా రాజు, సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌలు, మోరీగాడి రమేష్, సంగి రాజు, పిక్క గణేష్ ,మిట్ట శంకరయ్య ,వడ్డేమాన్ బాలరాజు, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కారే రాజు ,కోలా సదానందం , మద్య బోయిన ఉప్పలయ్య ,సాయిని కళ్యాణ్ ,ఎక్కాలు దేవ్ భాస్కర్ ,చెక్కిళ్ల అంజమ్మ ,జూకంటి విజయలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపంలో 500 కోట్లతో బుల్లెట్ ట్రైన్ హబ్ ఏర్పాటు
### భారత్ ఫ్యూచర్ సిటీ లో భాగంగా గ్రీన్ ఫీల్డ్ హైవేలు, హై స్పీడ్ ట్రైన్ లు, డ్రై పోర్ట్ నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం
### ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం
### ప్రధాన పారిశ్రామిక హబ్ గా మిర్యాలగూడను తీర్చిదిద్దుతాం

మిర్యాలగూడ, ఏప్రిల్ 28,( ప్రజాజ్యోతి ): రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోస్యం చెప్పారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి సి పి ఆర్ ఓ,





సీనియర్ జర్నలిస్ట్ మధుసూదన్ కుటుంబ సభ్యులను ఓదార్చేందుకు మిర్యాలగూడ కు వచ్చిన ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రజా ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా నేషనల్ హైవేలు, గ్రీన్ ఫీల్డ్ హైవేలు, హై స్పీడ్ ట్రైన్ లు, డ్రై పోర్టుల నిర్మాణాల ఏర్పాటు కు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపంలో 500 కోట్లతో బుల్లెట్ ట్రైన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన డిపిఆర్ ఈ ఏడాది నవంబర్ నాటికి పూర్తవుతుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు కేవలం రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి నిధుల కోసమేనని అన్నారు. పదేళ్లు కొట్లాడి సాధించిన తెలంగాణని అభివృద్ధి చేయలేని బిఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని చురకలంటించారు. రాష్ట్రానికి బిఆర్ఎస్ నాయకులు చేసిన విధ్వంసం పై ప్రజలు ఆగ్రహించి,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావులు పని లేక ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని ఆరోపణలు చేసినా రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని జోస్యం చెప్పారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చాలా బలంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో కూడా 12 స్థానాల్లో విజయం సాధించి క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు, సస్యశ్యామలం చేస్తామని అన్నారు. రానున్న రోజుల్లో మిర్యాలగూడను ఒక ప్రధాన పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. నేషనల్ హైవేపై నిర్మించాల్సిన ఫ్లైఓవర్ పనుల గురించి ఇప్పటికే కాంట్రాక్టర్ల తో చర్చలు జరిపామని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వానికి కూడా అధికారికంగా లేఖ రాశామని, జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ల నిర్మాణం పనులు వేగవంతం చేస్తామన్నారు. హైవే పై ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వందల మంది పేద ప్రజలకు కంటి ఆపరేషన్ విజయవంతం

నాంపల్లి, ఏప్రిల్,28(ప్రజా జ్యోతి):
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజగోపాల్ రెడ్డి



సహకారంతో కొన్ని వందల మంది పేద ప్రజలకు కంటి ఆపరేషన్ చేయడం జరిగింది. అందులో భాగంగానే మంగళవారం నాంపల్లి మండలంలో కొంత మందికీ మరల పరీక్ష చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి (సంజీవ) రెడ్డి రాజు, నాంపల్లి టౌన్ ఉప సర్పంచ్ పానగంటి నిర్మల వెంకన్న, మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతల కొండల్, వార్డ్ సభ్యులు కామిశెట్టి నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు గాదెపాక నాగరాజు, సోషల్ మీడియా టౌన్ ఇంచార్జ్ కామిశెట్టి యాదయ్య , కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు మధు

ఆలేరు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)
పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను ఫీజు రియంబర్ మెంటును వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఏఐఎస్ఎఫ్



మాజీ జిల్లా అధ్యక్షుడు కందుల మధు అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా వారిని ఆలేరు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులతో సమస్యలు తొలగిపోవని వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ లను విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

## బాల్య వివాహాలను నిర్మూలించాలి: డిఎస్పీ శ్రీనివాసరావు

దేవరకొండ, ఏప్రిల్ 28, (ప్రజా జ్యోతి) :
మండలంలోని మైనంపల్లి గ్రామం వద్ద ఉన్న తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మహిళల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలన, సైబర్ నేరాలు, మిషన్ వాత్సల్య పథకం పై




అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం మొత్తం కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తు సాధించాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సీడీపీఓ చంద్రకళ, మైనంపల్లి సర్పంచ్ రామ్ సింగ్ నాయక్, బాలల హక్కుల రక్షణ కమిటీ సభ్యులు అంజలి, తేజస్విని, మెడికల్ సూపర్‌వైజర్ సఫీయా బేగం, సూపర్వైజర్లు విజయలక్ష్మి, చిట్టెమ్మ, ఎపిఎం విజయలక్ష్మి, ఏఎన్ఎంలు విజయ, స్వాతి, అంగన్వాడీ టీచర్లు కమలమ్మ, బుజ్జి, లచ్చి, ప్రిన్సిపాల్ హరిప్రియ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోల్ షాట్ బాల్ లో సేక్రెడ్ హార్ట్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

మోత్కూరు, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):
మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ లో నిర్వహించిన 1 వ రాష్ట్ర స్థాయి గోల్ షాట్ బాల్, షూటింగ్ బాల్ పోటీలో సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎం. తానయ్య, జిల్లా గోల్ షాట్ బాల్ సెక్రటరీ చాంద్ పాషా మంగళవారం తెలిపారు. వివిధ జిల్లాల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో తమ విద్యార్థులు



పాల్గొని అద్భుతమైన ఆట తీరును కనబరిచి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపును తెచ్చుకున్నారని తెలిపారు. షూటింగ్ బాల్ పోటీలో బాలుర జట్టు కె హర్షవర్ధన్, జి. చరణ్ తేజ్, టి.మణిదీప్, ఓ.శివస్వామి, ఎస్.అభినయ్ విద్యార్థులు రెండో స్థానంలో నిలవడంతో పాటుగా, జాతీయ స్థాయి గోల్ షాట్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. బాలికల విభాగంలో కె పౌర్ణమి, బి నీత శ్రీ, వర్షిత, సుమశ్రీ జట్టు జాతీయస్థాయి గోల్ షాట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ జాతీయ స్థాయి పోటీలు మే నెలలో ఢిల్లీ, బాపట్లలో జరగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, సెక్రటరీ తో పాటు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# 140వ మే డేను జయప్రదం చేయాలి



మోర్తాడ్ ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి) నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమించాలని కార్మిక లోకానికి 140వ మేడే ను జయప్రదం చేయాలని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా సంయుక్త మండల కార్యదర్శి జి కిషన్ అన్నారు. మంగళవారం మోర్తాడ్ మండల కేంద్రంలో కార్మికులతో మేడే పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు మే ఒకటే తారీఖునమేడే కార్మిక దినోత్సవం లో రైతు కూలీలు గ్రామపంచాయతీ వర్కర్స్ బీడీ కార్మికులు వివిధ పరిశ్రమలో పనిచేసే కార్మికులు కర్షకులు మేధావులు అందరూ పాల్గొని మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.జమున దయాల్ సింగ్ దశరథ్ భూమన్నరాజేశ్వర్ నర్సయ్య చిన్నక్క సురేందర్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

### వడ్ల లారీ బోల్తా

# బోధన్ సమీపంలో తప్పిన పెను ప్రమాదం



ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 28.. బోధన మండలం కల్దుర్కి గ్రామం వద్ద వడ్ల లారీ బోల్తా పడడంతో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. వడ్ల లారీ లోడుతో వస్తుండగా రాజన్న చౌరస్తా దగ్గర బోల్తా పడింది వడ్ల సంచులు రోడ్డుపై పడి పోయాయి ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ లారీలోని ఇరుక్కొని పోవడంతో స్థానికులు గమనించి లారీ డ్రైవర్ను సురక్షితంగా బయటకు తీశారు ఈ సంఘటన లో డ్రైవర్ కు స్వల్ప స్థానికులు తెలిపారు విషయం తెలుసుకున్న బోధన్ రూరల్ ఎస్సై మచ్చుందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని వడ్లను రోడ్డుపై నుండి తొలగించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టారు

# సభను విజయవంతం చేయాలి



రుద్రూర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) : బోధన్ పట్టణంలో ఈనెల 30న ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరగబోయే మహనీయుల జయంతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆ కమిటీ బోధన్ డివిజన్ అధ్యక్షుడు నీరడీ ఈశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బోధన్ డివిజన్ పరిధిలోని బహుజనులను జాగృతం చేసి మహనీయుల జయంతోత్సవాలను ప్రతి సంవత్సరం లాగే నెల చివరిలో నిర్వహించడం జరుగుతుందని,సభకు ముఖ్య అతిథిగా ప్రజా కవి వాగ్గేయ కళాకారులు,ఎమ్మెల్సీ గోరటి వెంకన్న వస్తున్నారు. అదే రోజు సాయంత్రం భారీ ర్యాలీ,సాంస్కృతిక కార్యక్రమాలు, బొంబాయి వారిచే అమ్మ, సమ్మ కార్యక్రమాలు ఉంటాయని కావున కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ గౌరవ అధ్యక్షులు పరిమి కోటేశ్వరరావు, కో కన్వీనర్స్ సింగడే పాండు,నీరడి రవి,కమిటీ సభ్యులు దాసరి శ్యామ్,రాహుల్, అలోక్,విట్టల్,అంబేద్కర్ సంఘం నాయకులు నర్సింలు,కిషోర్,నవీన్,సురేష్,బబ్లు తదితరులు ఉన్నారు.

## మంత్రి సీతక్క పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ రూలర్ ( ప్రజా జ్యోతి) రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క బుధవారం రోజున నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు ఈ నేపథ్యంలో మంత్రి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం పరిశీలించారు జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్చార్జ్ మంత్రి పాల్గొననుండగా కలెక్టర్ ఆడిటోరియంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు కలెక్టర్ వెంట ఇంచార్జ్ అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, డి ఆర్ డి ఏ సాయన్న, ఆర్డీవో రాజేంద్రకుమార్, డి డబ్ల్యు ఓ, పద్మ తదితరులు ఉన్నారు.

# 15వ ఆర్థిక సంఘ నిధులతో గ్రామల అభివృద్ధి



సిరికొండ ( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 28 కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘ నిధులు క్రమంగా విడుదల చేస్తుంది.నూతన పాలకవర్గం ఏర్పాటు అయ్యాక తూంపల్లి గ్రామానికి 3 విడతలుగా కేంద్ర ప్రభుత్వం 983720 రూపాయలు విడుదల చేసింది అని తూంపల్లి 5వ వార్డు సభ్యులు రాజు పేర్కొన్నారు..ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వస్తువుల కల్పన, పారిశుధ్య కార్యక్రమలు,ఈ అర్థిక సంఘ నిధుల వల్ల వెగవంతంగా కొనసాగుతాయి అని అయిన అభిప్రాయపడ్డారు.సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పాలకవర్గం అందరం కలిసి గ్రామన్ని అభివృద్ధి పథంలో ముందుకు తిసుకవేళ్తమని అయన పేర్కొన్నారు..

# పొలముకు వెళ్లే బాట మూసివేత

### – రైతులకు తీవ్ర ఇబ్బందులు



బాన్సువాడ ఆర్‌సి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి) బీర్కూరు మండలం సాంబాపూర్ గ్రామంలో రైతులకు ముఖ్యమైన వ్యవసాయ బాట మూసివేయబడడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. గ్రామస్తుల వివరాల ప్రకారం, ప్రభుత్వం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు సుమారు 20 గుంటల చొప్పున భూములు కేటాయించబడ్డాయి. గత 60--70 సంవత్సరాలుగా అదే బాటను రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు వినియోగిస్తూ వస్తున్నారు. అయితే ఇటీవల ఒక వ్యక్తి ఆ రహదారి తన పరిధిలో ఉందని పేర్కొంటూ బాటను తవ్వి మూసివేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ప్రశ్నించిన గ్రామస్తులను కేసులు పెడతామని బెదిరిస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాట మూసివేత వల్ల పంట పనులు అడ్డంకులు ఎదుర్కొంటున్నాయని, వ్యవసాయ కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించి, రైతులకు న్యాయం చేయాలని సాంబాపూర్ గ్రామస్తులు కోరుతున్నారు.

### రోడ్డు ప్రమాద బాధితునికి

# సకాలంలో ఓ నెగిటివ్ రక్తం అందజేత

– 11 వ సారి రక్తదానం చేసే ఆదర్శంగా నిలిచిన ప్రశాంత్ గౌడ్

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 28. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో రోడ్డు ప్రమాదంలో ఇసాయిపేట్ గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణ కు అత్యవసరంగా ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో రెడ్డిపేట్ గ్రామానికి చెందిన ప్రశాంత్ గౌడ్ 11 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగింది అని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఏ,బి,ఏబి,ఓ నెగిటివ్ రక్త గ్రూపులు దొరకడం ఎంతో ఇబ్బందికరమైన విషయం అని,ప్రతి ఒక్కరూ వారికి సంబంధించిన రక్త గ్రూపును తెలుసుకొని ఉండాలని అన్నారు. సంవత్సరంలో రెండుసార్లు రక్తదానం చేసే వారికి గుండె జబ్బులు,క్యాన్సర్,కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉ ంటాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు తెలియజేయడం జరిగిందని,ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకొని రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న ప్రశాంత్ గౌడ్ ను అభినందించడం జరిగింది.

# బస్టాండ్ ఆవరణలోని దుకాణాల తొలిగింపు





నాగిరెడ్డిపేట్, ఏప్రిల్28(ప్రజాజ్యోతి); నాగిరెడ్డిపేట్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలు/డబ్బాలను మంగళవారం ఆర్టీసీ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ స్థలంలో కొందరు వ్యక్తులు ఆక్రమంగా దుకాణాలు /డబ్బాలను ఏర్పాటు చేసుకోవడంతో బస్టాండ్ లోకి బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడంతో ఏప్రిల్ 15వతేదీన గోపాల్ పేట్ గ్రామాపంచాయితీ కార్యదర్శి రాజు అట్టి దుకాణాలను తొలిగించాలని నోటీసుల జారీ చేశారు. దింతో దుకాణదారులు స్పందించకపోవడంతో మంగళవారం నాగిరెడ్డిపేట్ పోలీసుల సమక్షంలో వాటిని తొలిగించినట్లు బాన్సువాడ డిపో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మంజుల తెలిపారు. అలాగే మండల కేంద్రం నుంచి సుదురా ప్రాంతాలకు నడిపే ఆటోలు బస్టాండ్ లో నిలుపవద్దని,బస్టాండ్ నుంచి 3 కి.మీ దూరంలో నిలపాలని, బస్టాండ్ లో ఆటోలను నిలిపితే కఠిన చర్యలు ఉంటాయని ఆటో డ్రైవర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట్ గ్రామ ఉపసర్పంచ్ గులాం హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి రాజు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం నూతన బోరు ఏర్పాటు

### – కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు



నాగిరెడ్డిపేట్, ఏప్రిల్28 (ప్రజాజ్యోతి); నాగిరెడ్డిపేట మండలంలోని మెల్లకుంట తండా గ్రామా పరిధిలోని మహాదేవునిగడ్డ తండాలో తీవ్రమైన నీటి కొరత నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం రోజూ కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను మాజీ జడ్పిటిసి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి సీనియర్ హైకోర్టు న్యాయవాది మొహ్మద్ మొయిన్ అహ్మద్ ఖాద్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఖాద్రి వెంటనే స్పందించి,తన అల్లుడి ద్వారా మంగళవారం బోరు బావి తవ్వకాన్ని ప్రారంభించారు. బోరు తవ్వకాలు చేపట్టడంతో తండా వాసుల నీటి సమస్యకు తాత్కాలిక ఉపశమనం లభించింది. గ్రామంలో నీటిసమస్యను తీర్చిన న్యాయవాది ఖాద్రికు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ బాల్య నాయక్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు తండా ప్రజలు పాల్గొన్నారు.

## టెక్నీషియన్ నారాయణను అభినందించిన వెంకటేష్





బాన్సువాడ ఆర్‌సి ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి) పోతంగల్ అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ వెంకట్ పోతంగల్ అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి అంబులెన్స్ లో నిల్వ ఉన్న మందులను ఎప్పటికప్పుడు కాలం చెందిన మందులను తీసివేయాలని ఆయన మెడికల్ టెక్నీషియన్ నారాయణకు సూచనలు చేశారు. పైలట్ దినేష్ డ్రైవింగ్ పట్ల తగు సూచనలు చేసి అంబులెన్స్ కు సంబంధించిన వస్తువులను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అంబులెన్స్ లో పేషెంట్లకు ఉపయోగించే ఐటమ్స్ ను వాటి ఉపయోగం అడిగి తెలుసుకున్నారు. అంబులెన్స్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రోగులకు రోగులకు సేవలు చేస్తూ ప్రాణాలను కాపాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ 108 సిబ్బంది ఈఎంటి కె నారాయణ పైలెట్ దినేష్ పాల్గొన్నారు.

## జనగణలో స్వీయ నమోదును వినియోగించుకోవాలి

### – తహాశీల్దార్ బిక్షపతి



నాగిరెడ్డిపేట్, ఏప్రిల్28(ప్రజాజ్యోతి); జనగణనలో భాగంగా స్వీయ నమోదు విధానాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తహాశీల్దార్ బిక్షపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో స్వీయ నమోదు విధానంపై సమావేశం నిర్వహించారు. కేంద్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జనగణనలో రాష్ట్రంలో స్వీయ గణన ప్రక్రియ ఈ నెల 26 నుంచి మే 10 వరకు నిర్వహిస్తుందని, అనంతరం మొదటి విడత మే 11 నుంచి జూన్ 9 వరకు హౌస్ లిస్టింగ్ హౌస్ సెన్సెస్ ఉంటుందని ఆయన తెలిపారు. జనగణన అధికారిక వెబ్‌సైట్ ద్వారా తన కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేవిధంగా గ్రామాలల్లో ప్రజలకు అవగాహన కల్పించేలా బాధ్యత ప్రతి కార్యదర్శి తీసుకోవాలని, గ్రామాల్లో ప్రతి యువతకు అవగాహన కల్పించి స్వీయనమోదు నమోదు చేయించాలని తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలు, నివాస సమాచారం, విద్యార్హత, ఉపాధి వంటి అం శాలను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఒక కుటుంబానికి ఒక సెల్ నంబరు మాత్రమే ఉపయోగించాలన్నారు. ఈ స్వీయనమోదు ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ రాజేశ్వర్,దఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,ఎంపీఓ ప్రభాకర్ చారీ, ఎంపీఎస్ఓ స్వాతి ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రామారెడ్డి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి రామారెడ్డి మండల కేంద్రంలోని సీఎం రిలీఫ్ లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు రైతు వేదిక ప్రాంగణంలో తోకల లింగవ 16500/-, చాత్రబోయిన బైరయ్య 60000/-, మాసన్న గారి స్వామి 53500/-, చొప్పున గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నామాల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు రవీందర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అమ్ముల పశుపతి, ఏం సి డైరెక్టర్ రావుఫ్, కామారెడ్డి రవి, లక్కాకుల శేఖర్, చాత్రమైన కిషన్, రంజిత్, తోకల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

### కామారెడ్డి భరోసా బృందం

## ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు







కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 28. (ప్రజాజ్యోతి) 99 రోజుల ప్రజా పాలన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం కామారెడ్డి భరోసా బృందం జిల్లా వ్యాప్తంగా పలు ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాలు కామారెడ్డి సాంఘిక సంక్షేమ హాస్టల్, పృథ్వీమ్ ఫౌండేషన్ ట్రైనింగ్ నర్స్ సెంటర్, మార్కల్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రం మరియు కామారెడ్డి కళాభారతి ప్రాంగణాలలో నిర్వహించబడినవి. ఈ సందర్భంగా భరోసా బృందం విద్యార్థులు, సమాజ ప్రజలు మరియు సిబ్బందికి పలు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించింది. ముఖ్యంగా లింగ సమానత్వం, భరోసా కేంద్రం అందించే సేవలు, అవసర సమయంలో షీ టీంలను ఎలా సంప్రదించాలో వివరించారు. అదేవిధంగా అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 121, డయల్ 100, సైబర్ నేరాలకు 1930 వంటి నంబర్ల ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే గృహ హింస రకాలు, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం వంటి చట్టాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి వేదికల్లో తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించకూడదని సూచించారు. సైబర్ బెదిరింపులు, డిజిటల్ నేరాలు, ఫోటో మార్ఫింగ్, మనీ స్వాపింగ్ వంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, అలాంటి ఘటనలు ఎదురైన వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో భరోసా కోఆర్డినేటర్ శ్రీమతి కవిత ఆధ్వర్యంలో సుమారు 550 మంది విద్యార్థులు, ప్రజలు మరియు సిబ్బంది సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల్లో చైతన్యం పెంపొందించడం, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల భద్రతపై స్పష్టమైన అవగాహన కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని భరోసా బృందం తెలియజేసింది.

## నూతన విద్యుత్ నియంత్రిక బిగింపు



రామారెడ్డి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామ పరిధిలో లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు తలెత్తుతున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ దోకి లచ్చయ్య స్పందించి తక్షణమే విద్యుత్ అధికారులతో నూతన ట్రాన్స్ఫార్మర్ ను బిగించడం జరిగింది. తక్షణమే విద్యుత్ అధికారులు సమస్యలు పరిష్కరించినందుకు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# పారిశుద్ధ్య పనులు ప్రారంభం





రామారెడ్డి ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న డ్రైనేజీ లు సమస్యగా తలెత్తడంతో తక్షణమే స్పందించిన గ్రామ సర్పంచ్ దోకి లచ్చయ్య, పాలకవర్గ సభ్యుల సమక్షంలో గ్రామంలోని డ్రైనే జీలలో కూడుకుపోయిన చెత్తను, మురికిని, పారిశుద్ధ్య కార్మికులతో దగ్గరుండి పనులను పర్యవేక్షించడం జరిగింది.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ వెంకట్ గౌడ్




**కొల్చారం (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 28 :** దళారులను నమ్మి మోసపోకుండా ప్రతి రైతు పండించిన దాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి మద్దత్తు ధర పొందాలని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ ) అన్నారు. మంగళవారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) ప్రారంభించారు.లి ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలం నర్సింలు, వార్డ్ సభ్యులు సదాల నర్సింలు, వార్డ్ మెంబర్లు మానేపల్లి సావిత్రి,కాదూరి సుశీల, సదాల నర్సింలు, రామాంజం, పంచాయతీ సెక్రటరీ పణింద్ర కృష్ణ, సీఈఓ పార్టిగారి కృష్ణ, సిబ్బంది బిట్ల నర్సిములు,కాదూరి కుమార్, తిమ్మాకపల్లి ప్రభాకర్, తిమ్మాకపల్లి సుధాకర్, శంకర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ ,సురేష్, రెడ్డి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

### లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు
# 15 మంది ప్రయాణికులకు గాయాలు





**కొల్చారం( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 28 :** ముందు వెళు_న్న వడ్ల లోడు లారీని వెనుక వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణికులు గాయాల పాలైన సంఘటన మంగళవారం మధ్యాహ్నం మండల కేంద్రమైన కొల్చారంలో మూతపడిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద జరిగింది. బోధన్ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు సికింద్రాబాద్ నుంచి బోధన్ వెళుతుండగా మార్గమధ్యలో కొల్చారం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు సమీపంలో ఎదురుగా వెళ్తున్న వడ్లల్లోడు లారీని వెనకవైపు నుంచి కొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న మెదక్ ఎల్లారెడ్డి బోధన్ ప్రాంతాలకు చెందిన 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురు పరిస్థితి విషమంగా ఉంది. నాలుగు 108 వాహనాల సహాయంతో క్షతగాత్రులను మెదక్ జిల్లా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ బస్సులో కండక్టర్ లేకపోవడం ఆ డ్రైవర్ కండక్టర్ గా డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తూ బస్సును అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు తెలిపారు.

# సెల్ఫ్ ఎన్యూమరేషన్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ (ప్రజాజ్యోతి) 28:** జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుండి జనగణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కలెక్టలోని కలెక్టర్ ఛాంబర్ లో సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానంలో స్వయంగా తన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేసుకోవడం వల్ల ప్రజల సమయం ఆదా అవుతుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఆ సమయంలో ముందుగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన వారు నమోదు సమయంలో పొందిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకో వాలని తెలిపారు.జిల్లా ప్రజలు అందరూ బాధ్యతతో పాల్గొని జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక

- 4 గురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక
- కో-ఆప్షన్ సభ్యులు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి








**దుబ్బాక ప్రతినిధి , ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** దుబ్బాక మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ఏట్టకేలకు ముగిసింది. మంగళవారం రోజున ఎలక్షన్ కమిషన్ అధికారి శ్రీనివాస్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, అధ్యక్ష తన జరిగిన ఎన్నికల్లో నలుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నికకు టిఆర్ఎస్ కౌన్సిలర్ లు మద్దతు పలికారు. మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్లు గా మహమ్మద్ ఖలీల్, ఆస యాదగిరి, గోనేపల్లి దేవలక్ష్మి, మహమ్మద్ నసీం (చిన్న) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కో-ఆప్షన్ సభ్యులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతగా పనిచేస్తూ దుబ్బాక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కో- ఆప్షన్ సభ్యులు తమకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అంతేకాకుండా ఎన్నికకు మద్దతు తెలిపిన కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆశ సులోచన - స్వామి, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం బలి కాకూడదు.. బాల్య వివాహాలపై కఠిన చర్యలు

- బాలిక హక్కులు కాపాడాలి.. బాల్య వివాహాలు ఆపాలి - బాల్యం కలల కోసం.. కట్టుబాట్ల కోసం కాదు
- తూప్రాన్‌లో బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ - తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, ఆర్డీవో జై చంద్రారెడ్డి





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 28:** తూప్రాన్ పట్టణంలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీసులు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో డీఎస్పీ నరేందర్ గౌడ్, ఆర్డీవో జై చంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సందేశం ఇచ్చారు.అనంతరం మానవహారం ఏర్పాటు చేసి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో ప్రతిజ్ఞ చేశారు. ఇందులో భాగంగా అధికారులు మాట్లాడుతూ,బాల్య వివాహం అనేది చిన్నారుల జీవితాన్ని చీకటిలోకి నెట్టే ప్రమాదకర నిర్ణయమని తెలిపారు. ప్రతి బాలికకు చదువు, ఆరోగ్యం, స్వేచ్ఛ హక్కులని గుర్తు చేశారు. తల్లిదండ్రులు పిల్లలను చిన్న వయసులో పెళ్లి చేయకుండా విద్య, లక్ష్యాల వైపు దారి చూపాలని సూచించారు.గ్రామ స్థాయిలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. సమాజం మొత్తం కలిసి ముందుకు వస్తేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తూప్రాన్ ఎస్ఐ గంగరాజు,అధికారులు,అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాల్యం కాపాడితేనే భవిష్యత్తు నిలుస్తుంది

- చిన్న వయసులో పెళ్లి కాదు - పెద్ద లక్ష్యాలే జీవిత మార్గం





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 28:** వెల్దుర్తి మండల మహిళా సమైక్య కార్యాలయంలో మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో అధికారులు బాల్య వివాహాల ప్రమాదాలు, యుక్త వయసులో ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియాలో పెరుగుతున్న ప్రలోభాలపై సమగ్రంగా వివరించారు. బాలికల భద్రత, విద్య, ఆరోగ్యం ఈ మూడు కాపాడితేనే సమాజం బలంగా ఎదుగుతుందని స్పష్టం చేశారు.

**బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు:**

చిన్న వయసులో పెళ్లి అంటే ఒక బాలిక జీవితంపై పెద్ద దెబ్బ. శారీరకంగా పూర్తిగా ఎదగకముందే వివాహం, గర్భధారణ వంటి పరిస్థితులు ఎదురైతే ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. రక్తహీనత, పోషకాహార లోపం, ప్రసవ సమస్యలు వంటి ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయి.అంతేకాదు, చదువు మధ్యలోనే ఆగిపోవడంతో ఆమె కలలు, లక్ష్యాలు చిద్రమవుతాయి. ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడే అవకాశాలు తగ్గిపోతాయి. భావోద్వేగంగా కూడా ఒత్తిడి, బాధ, నిరాశలు వెంటాడే ప్రమాదం ఉంది.

**యుక్త వయసులో ఆడపిల్లలు ఎలా ఉండాలి?**

ఈ దశలో విద్యపై దృష్టి పెట్టడం అత్యంత ముఖ్యం. మంచి లక్ష్యాలు పెట్టుకుని, తన ప్రతిభను పెంచుకోవాలి. శారీరక, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఓపెన్‌గా మాట్లాడే అలవాటు పెంపొందించుకోవాలి. సరైన స్నేహితులను ఎంచుకోవడం కూడా ఎంతో ముఖ్యం.

**సోషల్ మీడియాలో ప్రలోభాలు... జాగ్రత్తలు తప్పనిసరి!**


ఇప్పటి కాలంలో సోషల్ మీడియా ఒక పెద్ద వేదిక. కానీ అదే సమయంలో ప్రమాదాలకు కూడా కారణమవుతుంది. తెలియని వ్యక్తులతో చాట్ చేయడం, వ్యక్తిగత సమాచారం షేర్ చేయడం, ఫోటోలు పంపడం వంటి విషయాలు తీవ్ర ప్రమాదాలకు దారి తీస్తాయి.

ఏదైనా అనుమానాస్పద మెసేజ్‌లు, బెదిరింపులు వస్తే వెంటనే తల్లిదండ్రులు లేదా అధికారులకు తెలియజేయాలి. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఉమాదేవి, ఎస్ఐ రాజు, ఏపీఎం సుభాష్ గౌడ్, సూపర్వైజర్ సంధ్య, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి

- పలు అంశాలపై చర్చ - త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి






**దుబ్బాక ప్రతినిధి , ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సకల సౌకర్యాలు అందించడమే మా లక్ష్యం అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అభివృద్ధి కమిటీ మీటింగ్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆసుపత్రిలో కొన్ని సమస్యలు నెలకొన్నాయని ఆసుపత్రి సూపర్డెంట్ హేమరాసింగ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కంటి ఆపరేషన్ కి సంబంధించిన విషయాలు, అదేవిధంగా మోకాళ్ళ చిప్పలు మార్పిడి గురించి వాటికి సంబంధించిన పరికరాల గురించి, నిత్యం ఆసుపత్రి కి వచ్చే రోగులకు బస్టాండ్ సౌకర్యం గురించి, పోస్టుమార్టం రూమ్ వరకు సీసీ రోడ్డు గురించి, అంతేకాకుండా ఆసుపత్రి చుట్టు పెండింగ్లో ఉన్న ప్రహరీ గోడ గూర్చి, మరియు ఆస్పత్రిలో నూతన డ్రైన్ కొత్తగా నిర్మించాలని రోగులకు అవసరమయ్యే పరికరాలు అందించాలని ఆసుపత్రి చైర్మన్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... త్వరలోనే ఆసుపత్రికి కంటి ఆపరేషన్ కు సంబంధించి మెరుగైన పరికరాలు అందేలా కృషి చేస్తామని అంతే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న ప్రత్యేక సమస్యను త్వరలోనే తీరుస్తానని ఆసుపత్రి యజమాన్యానికి తెలిపారు. ఎంతోమంది నిరుపేదలు దుబ్బాక ప్రభుత్వాసుపత్రిని నమ్ముకుని వస్తున్నారని అలాంటి వారికి డాక్టర్లు అందుబాటులో ఉండి అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలన్నారు. రోగులకు డాక్టర్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సరైన సమయానికి ట్రీట్మెంట్ అందించాలని సూచించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను త్వరలోనే తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరాం సంగీత రవీందర్ ,16 వ వార్డు కౌన్సిలర్ దేవుని రాజు, డి సి హెచ్ ఎస్ అన్నపూర్ణ, ఆర్ ఎం ఓ అరుణ , సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఏవి శ్రీనివాస్ , ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాశీ విశ్వనాథుని బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దుబ్బాక పట్టణంలో గత రెండు రోజులుగా జరుగుతున్న కాశీ విశ్వనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు రథయాత్ర దుబ్బాక పురవీధుల గుండా కొనసాగింది. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాశీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల దేవేందర్ శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా

- ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం చేయూత - 10 వ వార్డు కౌన్సిలర్ బడుగు రాజు



**దుబ్బాక , ఏప్రిల్ 28( ప్రజా జ్యోతి)** ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడమే తన లక్ష్యమని పదో వార్డు కౌన్సిలర్ బడుగు రాజు అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పదో వార్డుకు సంబంధించి మహిళలకు పెళ్లి జరుగుతుందో వారి కుటుంబానికి 5016 రూపాయలు ఇస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా మంగళవారం రోజున పూస సత్తవ్వ- కీ" శే" ఎల్లయ్య గారి ద్వితీయ పుత్రిక మహేశ్వరి పెళ్లి సందర్భంగా 5016 రూపాయలు వారికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే తన లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ బి ఆర్ ఎస్ నాయకులు పెంబర్తి శ్రీశైలం, బత్తిని సతీష్ , చెట్ల హరీష్ , పెంబర్తి కార్తీక్ , పూస రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### వేసవి వేడిలో
# బాటసారులకు ఉపశమనం




**సిద్దిపేట రూరల్ ,ఏప్రిల్ 28 , (ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లా అలియన్స్ ఆధ్వర్యంలో మండే వేసవి నేపథ్యంలో బాటసారుల సౌకర్యార్థం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. హౌ సింగ్ బోర్డింగ్ కాలనీలోని శ్రీ లార్వెన్ స్కూల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని జిల్లా కాబినెట్ జాయింట్ సెక్రటరీ సుజాత ప్రసాద్, స్కూల్ యాజమాన్యం , సిబ్బంది కలిసి చేపట్టారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వేసవి కాలమంతా ప్రతి రోజు మజ్జిగ పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలియన్స్ సిద్దిపేట జిల్లా గవర్నర్ సోమ శివకుమార్, వనజ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్, జిల్లా కాబినెట్ సెక్రటరీ ధనుంజయతో పాటు స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## పరిగి సబ్ జైలు సందర్శించిన న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ

– ఖైదీల యోగక్షేమాలపై సమీక్ష





**పరిగి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** పరిగి సబ్ జైలును మంగళవారం వికారా బాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎ.రాధిక సందర్శించి ఖైదీల యోగక్షేమాలను తెలు సుకున్నారు. జైలులో ఖైదీల రోజువారీ దినచర్య, వసతుల గురించి జైలు సూపరిం టెండెంట్ రాజ్‌కుమార్ జడ్జికి వివరించారు. ఈ సంద ర్భంగా జైలు పరిసరాలు, బ్యారక్‌ల నిర్వహణ, ఖైదీలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ, క్షణికావేశంలో చేసిన తప్పుల వలన కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులు పడతారని, చేసిన తప్పులు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. జైలు నుండి విడుదలైన తర్వాత సత్ప్రవర్తనతో సమాజంలో జీవిస్తూ, కుటుంబ బాధ్యతలను గుర్తుంచుకోవాలని సూచించారు. ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా డిఫెన్స్ లాయర్ సదు పాయం కల్పించడం, బెయిల్ మంజూరు చేయించడంలో సహాయం అందిస్తామని తెలిపారు. లాయర్‌ను నియమించుకోలేని ఖైదీలు ఈ సేవలను వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ లాయర్లు వెంకటేష్, శ్రీనివాస్, గౌస్ పాషా, జైలు సిబ్బంది విశ్వనాథరావు, హరికృష్ణ పాల్గొన్నారు.

## వార్డు 5 ఓల్డ్ వాసవీ నగర్‌లో పర్యటించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** నవ కంటోన్మెంట్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం నియోజకవర్గంలోని వార్డు 5, ఓల్డ్ వాసవీ నగర్‌లో విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా ఇటీవల ఏర్పాటైన కాలనీ నూతన కమిటీ సభ్యులు, స్థానికులతో కలిసి వాసవీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి సమస్యలను నివేదించిన స్థానికులకు ఎమ్మెల్యే తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే నవ కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజల విశ్వాసమే తనకు బలమని శ్రీగణేష్ పేర్కొన్నారు. అధికారులతో సమన్వయం చేసుకుని వేగంగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఇదే కార్యక్రమంలో కార్ఖానా పోలీస్ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా, యువత దురాచారాల నుండి దూరంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తేలుకుంట సతీష్, కార్యదర్శి మణిగళ్ల శ్రీనివాస్, ఖజాంచి మాజేటి రాజేష్, సుబ్రహ్మణ్య స్వామి టెంపుల్ కమిటీ మాజీ చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## రామంతపూర్ హోమియోపతి ఆసుపత్రి సమీపములో చలివేంద్రం ప్రారంభం

– ప్రజల దాహార్తి తీర్చుతున్న బిఆర్ఎస్ నాయకులు కాలేరు జై నవీన్





**ఉప్పల్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి :** రామంతపూర్ ప్రధాన రహదారిలో గల ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రి సమీపంలో బీఆర్ఎస్ నాయకులు కాలేరు సురేందర్ కాలేరు జై నవీన్ కాలేరు ప్రణతి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హోమియోపతి హాస్పిటల్ ప్రిన్సిపల్ డాక్టర్ లింగరాజు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు మొదటి రోజున ప్రజల దాహార్తిని తీర్చడానికి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులుసంజయ్ జైన్ నరేందర్ రాజ్, బొసాని పవన్, లింగ నాయక్, రవి నాయక్, చందు నాయక్, శ్యామ్, మహేందర్ నాయక్, మహేందర్, జావిద్, సూరం శంకర్, చాంద్ పాషా, జాంగిర్, షేక్ అబు బాబా, షేక్ ఖదీర్, షేక్ కైసర్ అహ్మద్, శంకర్, సయ్యద్ పాష, మొహమ్మద్ అలీ, రమేష్, మహేందర్, కృష్ణ, నాని, గణేష్ నేత సదానంద్, విక్కీ, బబ్బి, అజయ్ కుమార్, టి సుగుణ, డి లక్ష్మి, మహబూబ్, నలిని రెడ్డి, రాజ్యలక్ష్మి, సబిత, లాస్య, అనిత, తదితరులు పాల్గొన్నారు

# పరిగిలో పెట్రోల్ కొరత కలకలం

- బంకుల ముందు కిలోమీటర్ల క్యూలు
- నాలుగు బంకులలోను రెండింటిలో పెట్రోల్ స్టాక్ వుండగా బారులు తీరిన వాహనాలు
- ఎండల్లో నిలబడలేక ఇబ్బందులు
- ఇది కృత్రిమ కొరతా? పుకార్ల ప్రభావమా?







**పరిగి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో రెండు రోజుల నుండి పెట్రోల్ కొరత తీవ్రంగా మారి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. పట్టణంలో ఉన్న నాలుగు పెట్రోల్ బంకుల్లో రెండు తాత్కాలికంగా మూసివేయబడటంతో రెండు భారత్ పెట్రోల్ బంక్‌లపై భారీగా ఒత్తిడి పడింది. ఉదయం నుంచే వాహనదారులు తమ బండ్లతో బంక్ వద్దకు చేరుకుని పొడవైన క్యూలలో నిలబడుతున్నారు. పెట్రోల్ కోసం ప్రజలు ఒక బంక్ నుంచి మరో బంక్ వరకు తిరుగుతూ "పిట్టల వేట"లా వెతుకుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.

చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాల్లో కూడా ఇంధనం దొరకకపోవడంతో పరిస్థితి మరింత దిగజారింది. అత్యవసర పనుల కోసం వెళ్లాల్సిన వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వేసవి తీవ్రత కూడా సమస్యను మరింత క్లిష్టం చేస్తోంది. ఎండలు విపరీతంగా ఉండడంతో బంక్‌ల వద్ద గంటల పాటు క్యూలో నిలబడటం ప్రజలకు కష్టంగా మారింది. వృద్ధులు, మహిళలు ప్రత్యేకంగా ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న వాహనదారులు కూడా దారిలో ఎక్కడా పెట్రోల్ దొరకక తమ గమ్యానికి చేరుతామా లేదా అనే అనిశ్చితిలో ఉన్నారు. ఈ కొరత సహజమా, పుకార్లు లేక కృత్రిమంగా సృష్టించబడిందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు డీలర్లు సరఫరా సమస్యల్ని కారణంగా చెబుతుండగా, మరికొందరు ప్రభుత్వ విధానాల వల్ల ఇంధన సరఫరా అంతరాయం ఏర్పడిందని అభిప్రాయపడుతున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పరిగిలో బాలల రక్షణ-డ్రగ్స్ వ్యతిరేక అవగాహన

– షీ టీం విస్తృత కార్యక్రమం – 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళల భద్రత, సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై చైతన్యం





**పరిగి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యాచరణలో పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిగి బాలసదనంలో మంగళవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల రక్షణ, భద్రత, మాదకద్రవ్యాల వ్యతిరేకత అంశాలపై విద్యార్థులకు, సిబ్బందికి వివరించారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలియజేశారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.

షీ టీం ఇంచార్జ్ నర్సిములు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, డయల్ 100, షీ టీం 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అదనంగా బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలు (1930), గుడ్ టచ్––బ్యాడ్ టచ్ వంటి అంశాలపై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బాలసదన సూపరింటెండెంట్ రంజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీం సభ్యులు బి.సావిత్రి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం





- ఆందోళనలో మొక్కజొన్న రైతులు
- తమకేమీ తెలియదంటు చేతులెత్తేస్తున్న వ్యవసాయ అధికారులు
- ప్రభుత్వ కొనుగోలు కేంద్రమా!దళారులను ఆశ్రయించడమా?
- సంకట స్థితిలో మొక్కజొన్న రైతులు

**తాండూరు ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి :** వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు సాగుచేసిన పంటల నమోదును ఆన్లైన్లో పొందుపర్చకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని సంబంధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాండూరు మండలం అల్లాపూర్, సిరిగిరిపేట గ్రామానికి చెందిన పలువురు రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారు. ఆ సమయంలో సంబంధిత క్లస్టర్ ఏఈఓ (వ్యవసాయ విస్తరణ అధికారి) పంటలను నమోదును ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో పొందుపరచాల్సి ఉన్నప్పటికీ రైతులు సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేయలేదు. దీంతో పంట దిగుబడి సమయంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి నిరాకరిస్తున్నట్లు చెప్పారు. ఇదే విషయమై వ్యవసాయ ఉన్నతాధికారుల దగ్గరికి తీసుకెళ్లగా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద పంటలను నమోదును ఎందుకు చేసుకోలేదని రైతులను తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు దళారుల వద్దకు వెళ్ళొద్దని స్థానిక ఎమ్మెల్యే తో పాటు ప్రజా ప్రతినిధులు కూడా చెప్తున్నప్పటికీ ఇవి మాటలవరకేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . వ్యవసాయ అధికారుల తప్పిదాలతోనే రైతులకు నష్టం వాటిలేలా పంటలను విక్రయించడం కోసం దళారుల వద్దకు వెళ్లేలా అధికారులే మార్గం చూపిస్తున్నారని చెప్పారు. కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర వస్తుందనుకుంటే మీ పంటల నమోదు మా వద్ద లేదు అంటూ వ్యవసాయ అధికారులు తిరస్కరించడం ఎంతవరకు సమంజసం అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించే హక్కు కూడా మాకు లేదా అంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికి వ్యవసాయ విస్తరణ అధికారుల తప్పిదమే అని రైతులు కరాకండిగా చెప్తున్నారు. అధికారులు చేసిన తప్పిదాలను కూడా రైతుల మీద రుద్దితే ఎలా అంటూ ప్రశ్నిస్తున్నారు. మాకు న్యాయం జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## చంపాపేట్ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం

– పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** మంగళవారం ఉదయం చంపాపేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ పర్యటనలో బైరమల్ గూడా చెరువు, ఎం.ఆర్.ఆర్ కాలనీ, చంపాపేట్ చౌరస్తా, మారుతి నగర్ కాలనీ, సామ సరస్వతి నగర్ కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైరమల్ గూడా మద్దెల చెరువు మురికి నీటితో కలుషితమై ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని పేర్కొన్నారు. గతంలో దివంగత నేత వంగ మధు చేసిన ప్రయత్నాలతో డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసినప్పటికీ, సరైన నిర్వహణ లేకపోవడం మరియు పైప్‌లైన్ సామర్థ్యం తక్కువగా ఉండటంతో సమస్య కొనసాగుతోందని తెలిపారు. చెరువులోకి మురికి నీరు రాకుండా అదనపు పైప్‌లైన్ ఏర్పాటు చేసి కెపాసిటీ పెంచే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెరువు పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పేర్కొంటూ, వాటిని అరికట్టేందుకు పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయించే విషయంపై కూడా అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎం.ఆర్.ఆర్ కాలనీలో వరదనీటి సమస్య పరిష్కారానికి రూ.6 కోట్లతో బాక్స్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతోందని, పనులు వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. యాదగిరి నగర్ కాలనీలో రూ.7 కోట్లతో చేపట్టిన వరద కాలువ పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో డ్రైనేజీ మరియు పైప్‌లైన్ వ్యవస్థలను విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని సూచిస్తూ, ప్రత్యేక అధికారులు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తాము నిరంతరం పర్యవేక్షిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి బిజెపి మాజీ కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, శ్వేతా మధుకర్ రెడ్డి, నరసింహ గుప్తా, చింతల సురేందర్ యాదవ్, పవన్ కుమార్, బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు వంగా సిద్ధాంత్ రెడ్డి, సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, లంకల రమేష్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, గూడూరు అవినాష్ రెడ్డి, పాశం శ్రీశైలం, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, సిల్వర్ అనిల్, యోగిరాజ్, శేఖర్, శ్రవణ్, వేణు, నరేందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, నరేష్, బసంత్, మరియు వివిధ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి బెయిల్ మంజూరు

– హర్షం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు
– తిరుగులేని నాయకుడు రోహిత్ రెడ్డి
– బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి



**తాండూరు ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి :** డ్రగ్స్ కేసులో జైలుకు వెళ్లిన తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరైనట్లు బిఆర్ఎస్ పార్టీ కి చెందిన ముఖ్య నేతల ద్వారా సమాచారం తెలిసింది. ఇదే విషయమై తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎదిరించి పోరాడే నాయకుడుగా సత్తా ఉన్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తిరుగులేని నాయకుడని దీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల్లో బలాన్ని నింపిన యువ నాయకుడు రోహిత్ రెడ్డి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎదురీడి పోరాడే తత్వం ఆయనలో ఉందన్నారు. డ్రగ్స్ కేసులో జైలుకు వెళ్లిన రోహిత్ రెడ్డికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కొందరు కావాలని రాజకీయ ప్రోద్బలంతో ఇబ్బందులకు గురి చేసిన న్యాయం మా వైపు ఉంటే ఎప్పటికైనా గెలుపు మాదేనని గుర్తు చేశారు. రోహిత్ రెడ్డికి బెయిల్ మంజూరు కావడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో సంతోషం వెల్లి విరుస్తుంది. న్యాస్థానం సూచనల మేరకు త్వరలోనే తాండూరు పర్యటన కూడా ఉండబోతుందని చెప్పారు.

## ఘనంగా మ్యాన్ పవర్ డెవలప్మెంట్ కాలేజ్ చైర్మన్ సతీష్ జన్మదిన వేడుకలు



**ఉప్పల్ ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి :** మ్యాన్ పవర్ డెవలప్మెంట్ కాలేజ్ చైర్మన్ మల్యాల సతీష్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కలిసి చైర్మన్ సతీష్ కు భారీ కేక్ కట్ చేసి హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులు కాలని వాసుసులు బాట సారులు 800లకు పైగా హాజరై అన్న ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం డెవలప్మెంట్ కాలేజ్ కరస్పాండెంట్ మల్యాల నాగలక్ష్మి మాట్లాడుతూ చైర్మన్ జన్మదిన వేడుకలను గత 6 సంవత్సరాలుగా అన్నదానంతో పాటు పాలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాన్ పవర్ కాలేజీ యాజమాన్యం, అధ్యాపక బృందం విద్యార్థులు బంధువులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెగూర్‌లో ఘనంగా కిషోర బాలికల అవగాహన సదస్సు

– బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి
– సర్పంచ్ మంకాల శ్రీశైలం



**నందిగామ, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి) :** నేటి సమాజంలో బాలికల రక్షణ, వారి విద్యాభివృద్ధి మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా చేగూరు గ్రామంలో ఒక ప్రత్యేక అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం చేగూరు సర్పంచ్ మంకాల శ్రీశైలం గారి పర్యవేక్షణలో అత్యంత ఉత్సాహంగా సాగింది.

**చట్టాలు – భద్రతపై పోలీసుల అవగాహన :** ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన నందిగామ పోలీస్ స్టేషన్ ဢာ× శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, టీనేజ్ వయసులో బాలికలు ఎదుర్కొనే వివిధ సామాజిక సవాళ్లను వివరించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన చట్టాలు, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సైబర్ భద్రతపై ఆయన కీలక సూచనలు చేశారు.

**నిపుణుల దిశానిర్దేశం :** కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ వీణ, అంగన్‌వాడీ టీచర్లు శివలీల, స్వర్ణలత, మంజుల మరియు జీమ్స్ హాస్పిటల్ డాక్టర్లు ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ, బాలికల పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత మరియు మానసిక ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను వివరించారు.

తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ, వారి విద్యా, ఉద్యోగ లక్ష్యాలను చేరుకోవడానికి ఎలా ప్రోత్సహించాలో దిశానిర్దేశం చేశారు.

**ప్రజా ప్రతినిధుల చొరవ :** ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వార్డు సభ్యులు స్వాతి సురేష్, అర్చన భీమయ్య, శేఖర్, పూజిత ప్రవీణ్, రాజశేఖర్ లు విశేష కృషి చేశారు. మహిళా సంఘాల ప్రతినిధులు చంద్రకళ, భాగ్య తదితరులు పాల్గొని, గ్రామ స్థాయి మహిళా సాధికారతపై చర్చించారు.

**గ్రామస్తుల ప్రశంసలు :** సర్పంచ్ మంకాల శ్రీశైలం గారు మాట్లాడుతూ, "బాలికల విద్య మరియు రక్షణ సమాజ ప్రగతికి పునాది. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తాం" అని తెలిపారు. గ్రామస్తులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ ఈ చొరవను అభినందించారు.



# ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలి..

- రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి..
- గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యం..
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సైదాపూర్ , ఏప్రిల్ 28( ప్రజాజ్యోతి ) గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలనీ, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి అధికారులు ఆదేశించారు. మంగళవారం వరిధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు వివిధ అంశాలపై కరీంనగర్ జిల్లా సైదాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా, మండల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు జిల్లా మండల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కలెక్టర్ తో పాటు అధికారులకు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు మిల్లులకు తరలించాలని ఇందుకు అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించాలని ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే పేమెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలన్నారు. మొదటి విడత లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగంగా అత్యంత ప్రతిష్ట భాగంగా చేపట్టాలని ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరిగేలా చూడాలన్నారు. విద్య వైద్యము మహిళ సంక్షేమం విద్యుత్తు వ్యవసాయము తదితర అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతానికి అధికారులు అంతా ప్రత్యేకంగా కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులంతా సమన్వయంతో కలిసి పని





పూర్తి చేయాలని సూచించారు. పూర్తయిన ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి మంజూరైన వివిధ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పైపులైన్ పనులు ట్యాంక్ మరమ్మత్తులు లీకేజీలు పనులు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఏమైనా మరమ్మత్తులు అవసరం ఉంటే నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులకు ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుకున్నామని కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు వెంటనే తరలించేలా చూస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటికి సంబంధించిన పనులు పెండింగ్లో ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించా చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కరీంనగర్ జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, డీఆర్డీవో శ్రీధర్, డీఎస్ఓ నర్సింగరావు సివిల్ సప్లై డిఎం రజనీకాంత్ డిపిఓ జగదీశ్వర్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో యాదగిరి పలువురు జిల్లా అధికారులు మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాచర్ల గొల్లపల్లి యువకుడు మలేషియాలో గుండెపోటుతో మృతి...

### ప్రభుత్వాన్ని మృత దేహాన్ని తొందరగా పంపించాలని వేడుకున్న గ్రామ ప్రజలు....

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపెల్లి గ్రామానికి చెందిన పొన్నాల వెంకట్ రెడ్డి మంగళవారం తెల్లవారుజామున మలేషియాలో గుండెపోటుకు గురై మృతి చెందినట్టు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వెంకట్ రెడ్డి కుటుంబం ఇటీవల స్వగ్రామానికి వచ్చి కొద్ది రోజులు గడిపి తిరిగి ఉపాధి నిమిత్తం మలేసుకు వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. అకస్మాత్తుగా ఆయన మృతి వార్త రావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు వినిపిస్తున్నారు. వెంకటరెడ్డి మృదేహాన్ని త్వరగా స్వగ్రామాన్ని తరలించాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మరియు సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు కు వాట్సప్ ద్వారా గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఉపసర్పంచి పొన్నాల మనమ్మ తదితరులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించి మృతదేహాన్ని త్వరగా పంపించుటకు సహకరించాలని గ్రామస్తులు ప్రజలు కోరుకుంటున్నారు.పంట మార్పిడితోనే అధిక లాభాలు: రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల సూచన.



## భూసారాన్ని కాపాడుకుందాం అధిక దిగుబడులు సాధిద్దాం

వేములవాడ,ఏప్రిల్,28:ప్రజాజ్యోతి. తిప్పాపురంలో రైతులకు అవగాహన సదస్సు రైతుల ఆదాయాన్ని పెంపొందించడం మరియు భూసారాన్ని సంరక్షించడమే లక్ష్యంగా వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపురం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై



కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నోడల్ అధికారి డా.ఆర్.సాయికుమార్ మాట్లాడుతూ..రైతులు ఒకే రకమైన పంటలు వేయకుండా పంట మార్పిడి విధానాన్ని పాటించాలని కోరారు. దీనివల్ల తెగుళ్ల ఉధృతి తగ్గడమే కాకుండా భూమి యొక్క ఉత్పాదకత పెరుగుతుందని వివరించారు. భూసార పరీక్షల ప్రాముఖ్యతను తెలుపుతూ, మట్టిలోని పోషకాల ఆధారంగా ఎరువులను వాడాలని సూచించారు. మరో శాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో నీటి వినియోగంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ వంటి తుంపర సేద్యం పద్ధతులను అవలంబించాలని తెలిపారు. సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఏఈఓ రాజు మరియు శాస్త్రవేత్తలు రైతులు అడిగిన వివిధ సందేహాలకు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని, శాస్త్రవేత్తలు సూచించిన మెళకువలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.

## బీ ఆర్ ఎస్ కార్యకర్త పార్థివ దేహానికి నివాళు లర్పించిన బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు

ఇల్లంతకుంట ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పోత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ కార్యకర్త సోషల్ మీడియా వారియార్ బండారి శ్రీకాంత్ గౌడ్ సోమవారం రోజుఆకస్మాత్తుగా గుండెపోటుతో



మరణించగ మంగళవారం రోజు పోత్తూరు గ్రామంలో శ్రీకాంత్ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకి మనోధైర్యాన్ని కల్పించిన రాజన్న సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బి ఆర్ ఎస్ నాయకులు.

## దాతల సహకారంతో 1834 రోజులుగా పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం

వేములవాడ,ఏప్రిల్,28:ప్రజాజ్యోతి. ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వ హిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటిఅన్న దాతలుగా చిన్నారులు పిప్పరి మోక్షిత్ మహీరాల పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మ నాన్న పిప్పరి మల్లేశం సుజాత దంప తులు శాశ్వత అన్న దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామదుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని మీ ఇంట్లో జరిగే శుభకార్యాలకు మరియు ఇతర త్రకార్య క్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 9246939388కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగుల చంద్రశేఖర్ సగ్గు రాహుల్ మఠం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



## బాల్య వివాహాల నిరోధం సమిష్టి బాధ్యత

### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 27 నుండి వచ్చే నెల 2 వరకు పిల్లల సంరక్షణ, భద్రత అనే అంశంపై వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తు బాలికల హక్కులను హరించడమేనని అన్నారు. యుక్త వయసు రాకముందే గర్భం దాల్చడం వల్ల రక్తహీనత పోషకాహార లోపం లాంటివి తలెత్తుతాయని, తల్లి బిడ్డల ఆరోగ్యానికి ప్రమాద కరమని తెలిపారు. చిన్న వయసులో వివాహాల సూచించారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కి సమాచారం ఇవ్వాలన్నారు. నల్సార్ యూనివర్సిటీ కన్సల్టెంట్ డేవిడ్ రాజ్ ఫోక్సో చట్టంపై, డాక్టర్ మధుసూదన్ రెడ్డి బాల్య





న్నారు. ఇందులో భాగంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యుక్త వయసు గల బాలికలకు ( స్నేహ గ్రూప్ సభ్యులకు) ప్రత్యేక అవగాహన కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరి యంలో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల అనేక మానసిక శారీరక సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. బాల్య వివాహం ద్వారా మాతృ శిశు మరణాలు సంభవించే అవకాశం ఉందన్నారు.సోషల్ మీడియా ప్రభావంతో కొంతమంది బాలికలు ప్రేమ పేరుతో మోసపోతున్నారని తెలిపారు. తల్లిదండ్రుల పిల్లలను ఎంతో గారాబంగా పెంచుతూ కష్టపడి చదివిస్తున్నారని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువు ఉద్యోగంపై దృష్టి పెట్టాలని తెలిపారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజం బాల్య వివాహాల నిరోధానికి కృషి చేయాలని వివాహాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు నిరోధిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ వై.సునీల్ రావు, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి , జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డిఆర్డిఓ రవి, అడిషనల్ డీఎంహెచ్వో సుధా, పోలీస్ ఇన్స్పెక్టర్లు పుల్లయ్య, శ్రీలత, సిడిపిఓ సబిత, డిసిపిఓ పర్వీన్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం విజయవంతం

ముస్తాబాద్, ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం, బందనకల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఈరోజు (28.04.2026) "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు – అన్నదాతల అవగాహన కార్యక్రమం" విజయ వంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం "అన్నదాతల అభివృద్ధి కార్యక్రమం (ఏప్రిల్ 27 – మే 23, 2026)"లో భాగంగా జరిగింది. ఈ సందర్భంగా డా. జి. ప్రియదర్శిని (అసిస్టెంట్ ప్రొఫెసర్) మరియు ఎం. సంధ్యా (టీచింగ్ అసోసియేట్) రైతులకు ఆరు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా తక్కువ యూరియా వాడకం, సాగు ఖర్చుల తగ్గింపు, నేల ఆరోగ్యం పరిరక్షణ, పంట మార్పిడి విధానం, సాగునీటి ఆదా మరియు సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు. వ్యవసాయ అధికారి ( ఏ ఓ ) అనుషా ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, సబ్సిడీలు మరియు వాటి ద్వారా రైతులకు లభించే ప్రయోజనాలపై సమగ్రంగా వివరించి, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఆయిల్ పామ్ క్లస్టర్ అధికారి డి. హరీష్ పంటల విభిన్నీకరణలో భాగంగా ఆయిల్ పామ్ సాగు ప్రాముఖ్యతను వివరించి, దీని ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. వ్యవసాయంలో అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది రైతులు హాజరై, కార్యక్రమంపై



విద్యార్థులు బి. సుష్మ తేజ, డి. అఖిల, పి. శ్రీధర్ వర్మీ కంపోస్టింగ్పై అవగాహన కల్పించి, సేంద్రియ ఎరువుల తయారీ విధానం మరియు ఉపయోగాలను వివరించారు. గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ కార్యక్రమంలో పాల్గొని, రైతులు ఆధునిక పద్ధతులను అవలంబించి సానుకూలంగా స్పందించారు. తమ అభిప్రాయాలు, ఆశలు పంచుకుంటూ, మరింత అభివృద్ధి కోసం సూచనలు చేశారు. రైతుల్లో అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సుల్తానాబాద్, ఏప్రిల్ 28: (ప్రజా జ్యోతి) మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినపల ప్రకాష్ రావు ప్రారంభించారు. నారాయణపూర్, కొదురుపాక, దేవునిపల్లి, చిన్నకల్వల, చిన్నబొంకూర్, మియాపూర్, పెర్కపల్లి, రెబల్ దేవ్పల్లి గ్రామాల్లో సింగిల్ విండో సహకార సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. కనీస మద్దతు ధర ప్రకారం పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహిస్తామని తెలిపారు. తూకం, తేమ కొలతలను కచ్చితంగా పరిశీలించి, వెంటనే రశీదులు అందజేస్తామని చెప్పారు. రైతుల పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ వి. వెంకటేశ్వర్లు, సంఘ అధికార ప్రతినిధి ఎండి ముఫాసిరుద్దీన్, సీఈవో రమేష్, శ్రీగిరి శ్రీనివాస్, దామోదర్ రావు, చిలక సతీష్, పన్నాల రాములు, మోహన్ రావు పాల్గొన్నారు. అలాగే సర్పంచులు గుడుగుల సతీష్, ఏరుకొండ స్రవంతి, రమేష్, ఉత్తమ కుమారి, అట్ల కుమార్, మేకల పోశం, అబ్బోజు కవిత,



చారి తదితరులు హాజరయ్యారు. ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, అందమైన కొండలరావు మాధవరావు దేవేందర్రావు మల్లికార్జున్ సాది తోపాటు అధికారులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## అగ్రహారం శ్రీజోడాంజనేయస్వామి ని దర్శించుకున్న సిరి సిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి.

వేములవాడఏప్రిల్,28:ప్రజాజ్యోతి. వేములవాడఅర్బన్ మండలం అ గ్రహారంగ్రామంలోనిశ్రీజోడాంజనేయ స్వామిని సిరిసిల్ల డి ఎస్ పి నాగేంద్ర చారి మంగళవారం రోజు న దర్శించుకుని మొక్కులు చెల్లిం చుకున్నారు, ఆలయ పూజారి చెన్నోజుల లక్ష్మ ణశర్మ ఈసందర్భంగా శ్రీ జోడాం జనేయ స్వామికి ప్రత్యేక పూజ లు చేసి వారి పేరిట అర్చనలుచే సి హారతి నిచ్చి డి.ఎస్.పి నాగేం ద్ర చారి ఎల్లారెడ్డిపేట సీ ఐ వెంక టేష్ కు తీర్థప్రసాద లు అందజేశా రు అనంతరం ఆలయ ప్రాంగణం లో డి ఎస్ పి నాగేంద్రచారి సీ ఐ వెంకటేష్ కు ఆశీర్వ చనములు ఇచ్చారు

## అన్నదాతను ఆదుకోమంటే ఈ అక్రమ అరెస్టు లేంది

- వడ్లు కొనమంటే అడ్డమైన కోర్రీలా
- కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతో ఇప్పటికే అన్నదాతలకు అపార నష్టం జరిగింది
- ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా సకాలంలో వడ్లు కొనుగోలు పూర్తి చేయాలి

చొప్పదండి, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి): ధాన్యం కాంటాకు తంటాలెంటని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, రైతులు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి చొప్పదండి పట్టణంలో మంగళవారం ఎన్టీఆర్ విగ్రహం దగ్గర రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు.పోలీసులు రైతులను, బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
ధాన్యం లిఫ్టింగ్కు ఆన్లైన్ ట్రకోట్లు, జీపీఎస్ నిబంధనను ఎత్తివేయా



లని డిమాండ్ చేసారు.వడ్ల కొనుగోలులో ప్రభుత్వం నిబంధన జీపీఎస్, ఆన్లైన్ ట్రక్ట్ పేరుతో అనేకమైన ఇబ్బందులు వస్తాయని అన్నారు.జీపీఎస్, ఆన్లైన్ ట్రక్ట్ రవాణాకు తప్పనిసరి చేస్తే, ట్రాక్టర్కురూ.4 వేల వరకు ఖర్చు రైతులకు భారం పడుతుందని అన్నారు. ఈ పద్ధతిలో ఒక్కో కేంద్రంలో వడ్లు ఎత్తేందుకు 2 నెలల సమయం పట్టి, అకాల వర్షాలు పడితే అన్నదాతల గతి ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతో ఇప్పటికే అన్నదాతలకు శాపంలా మారిందని, కొనుగోలు కేంద్రాల పరిధిలో నేటి నుంచి అమల్లోకి వచ్చే కొత్త నిబంధనలు రైతుల పాలిట శరాఘాతంగా మారే ప్రమాదమున్నదనీ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల నుండి విముఖత వ్యక్తం అవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు పెడ చెవిన పెడుతున్నాయని అన్నారు.వడ్ల కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ట్రాన్స్ పోర్టు చేసే వాహనాలకు జీపీఎస్ విధానం ఏర్పాటు చేయాలనే నిబంధనను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద వివిధ కారణాల వల్ల కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయని,ఈ పరిస్థితుల్లో కొత్త నిబంధనలు పెట్టడం వల్ల రైతులకు ఇబ్బందులు కలిగే అవకాశాలున్నాయని,కెసిఆర్ ప్రవేశపెట్టిన పాత నిబంధన ప్రకారమే,వర్షాలు రాకముందే కొనుగోళ్ల పక్రియ వేగవంత చేసి అన్నదాతలను ఆదుకోవాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళనలు తీవ్రతరం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు డి ఆర్ డి ఓ మచ్చ గీత

ఇల్లంతకుంట ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో మంగళవారం రోజు ఉపాధి హామీ కూలిలకు వేసవి కాలంలో ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేయడం జరిగిందని డి ఆర్ డి ఓ మచ్చ గీత తెలిపారు. ఉపాధి హామీ



జరుగుతున్న ఫీడర్ ఛానల్ పనులను ఆమే పరిశీలించారు. పని వద్ద ఉపాధి హామీ కూలీలకు అందిస్తున్న సౌకర్యాలు నీరు, నీడ, ప్రథమ చికిత్స పెట్టె , ఓఆర్ఎస్ ప్యాకెట్స్ గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిది కూలీలకు తప్పనిసరిగా అందివ్వాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవి ఎండలు ఎక్కువ ఉన్న దృష్ట్యా కూలీలు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పనులు ముగించుకునే విధంగా ఉదయం 6 గంటలకే పనులకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికల, ఏపీఓ పులి చంద్రయ్య, ఏపిఎం కుమార్, ఉప సర్పంచ్ దొమ్మాటి అజయ్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రంజిత్, ఐకెపి సీసీ లు రాంచంద్రారెడ్డి, రాజేశ్వరి, వార్డు సభ్యులు దొమ్మాట శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ మమత,ఆశా కార్యకర్తలు, మేట్ లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

### బ్లాస్టింగ్‌తో కుప్పకూలనున్న

# వ్యవసాయ మార్కెట్ కార్యాలయం



- ప్రాణ భయంతో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది
- జిఎంకి సమస్య వివరించిన ఏఎంసి దోమ

**సత్తుపల్లి ఏప్రిల్28(ప్రజా జ్యోతి)** సింగరేణి అతి సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కార్యాలయం సింగరేణి బ్లాస్టింగ్ వలన పూర్తిగా శిధిలావస్థకు చేరుకున్నా పట్టించుకోకుండా అధికారులు ఉండటంతో, మంగళవారం సింగరేణి జిఎం చింతల శ్రీనివాస్ కు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాస్టింగ్ సమయంలో స్లాబ్ పెచ్చుకలు ఊడిపడుతున్నాయని, బిల్డింగు కదులుతున్నదని, సిబ్బంది భయంతో విధులు నిర్వహిస్తున్నారని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి,ప్రాణాలు కోల్పోయే పరిస్థితి కూడా ఉందని జిఎం కి విన్నవించారు. బ్లాస్టింగ్ ప్రభావాన్ని తగ్గించాలని లేదా నూతన బిల్డింగ్ సింగరేణి ఫండ్స్ ద్వారా మంజూరు చేయాలని, తాత్కాలిక మరమ్మత్తులైన చేసి వ్యవసాయ మార్కెట్ ను కాపాడాలని అన్నారు. వచ్చే వర్షాకాలంలో పూర్తిగా కుప్పకూలిపోయే పరిస్థితి ఉంది కాబట్టి,తక్షణమే చర్యలు తీసుకొని నరమ్మత్తులు చేపించాలని విన్నవించారు. వినతి పత్రం అందించిన వారిలో , రైతు సంఘం నాయకులు వెల్ది జగన్మోహన్రావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి,మట్టా చెన్నరావులు ఉన్నారు.

### ఉపాధి హామీ

# పనులను పర్యవేక్షించిన ఏపిడి శ్రీదేవి



**కారేపల్లి, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులను ఏపీ డి శ్రీదేవి మంగళవారం తనిఖీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా పనికి త్వరగా రావలసినదిగా, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కొలతల ప్రకారం పని చేయాలని, పని ప్రదేశం లో ఉండవలసిన మౌలిక వసతులు, ప్రథమ చికిత్స కిట్ మొదలగునవి ఏర్పాటు చేయాలని ఆమె పేర్కొన్నారు.గత వారాల పని డబ్బులు రావటం లేదు అని కూలీలు అడిగినప్పుడు, గత వారాలు చేసిన పని డబ్బులు వారం రోజుల్లో కూలీల ఖాతాలో జమ అవుతాయి అని తెలిపారు . అప్పాయిగూడెం లోని నర్సరీని సందర్శించి, మొక్కల పెంపకం చాలా జాగ్రత్తగా చేయాలి అని, అవసరం అయిన మొక్కలను నర్సరీ లో పెంచాలి అని తగు సూచనలు చేయటం జరిగింది. గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ ఉపాధి హామీ పథకంలో మేట్ గా పని చేసి సర్పంచ్ అయినందుకు సర్పంచిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్, ఏపీవో బి .కోటేశ్వరరావు,కార్యదర్శి బి .కృష్ణవేణి,ఇ సి సుధీర్,బి ఎఫ్ టి జి .వసంత్, మేట్ అజ్మీరా సురేష్, ఉపాధి హామీ కూలీలుతదితరులు పాల్గొన్నారు.

### మాదారంలో నీటీ

# ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ

సర్పంచ్ ఉమా నరేష్



**కారేపల్లి, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో మంగళవారం సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మసీద్ వద్ద ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి గారి నిధులతో నూతన బోర్లు నిర్మాణం, రిపేర్ లో ఉన్న పాత 12 బోరింగ్ ల రిపేరు,గోవిందు తశీడా సెంట్రల్ పైప్లైన్ వ్యవస్థ ద్వారా ఏకకాలంలో గ్రామానికి మంచినీటికి సరిపడా కావలసిన పైపులైను ఏర్పాటు చేయడం,మాదారంలో నూతన పైప్ లైన్ల నిర్మాణం,డ్రైనేజ్ లు క్లీనింగ్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో పెండింగ్లో ఉన్న పైప్లైన్ మరమ్మత్తులు చేయడం జరుగుతుంది ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బట్టు సంఘయ్య, బట్టు నరసయ్య, అజ్మీర రజిని, అజ్మీర వెంకటేశ్వర్లు, అజ్మీర బాలాజీ, పోతనబోయిన, గోవిందు, భారతి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మత్రు నాయక్



**కారేపల్లి, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని దుబ్బతండ గ్రామపంచాయతీ బస్ స్టాండ్ సెంటర్ లో మంగళవారం చలివేంద్రాన్ని సర్పంచ్ ఆంగోతు మాత్రు నాయక్, కార్యదర్శి రఘు లు ప్రారంభించారు. వేసవి ఎండల దృష్ట్యా, ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చడానికి పంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ మత్రు నాయక్ తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి గ్రామస్తుల సహకారం ఎంతో ఉందన్నారు. ఈకార్యక్రమంలో భూక్య లచ్చిరాం, బానోతు శ్రీరాం, మలోతు డకు, లక్ష్యం, నంద, గనేష్, బాబురావు, రవి, రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది మహేష్, రవి, హిట్లర్, రమేష్, బిల్ తీ, తదితరులు పాల్గొన్నారు.

# 800 గజాల ప్రభుత్వ భూమి కబ్జా

– కబ్జా చేరలనుండి భూమి కాపాడాలంటూ జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు



**చుంచుపల్లి , ఏప్రిల్ 28 ( ప్రజాజ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ప్రశాంతినగర్‌లో ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం వివాదాస్పదంగా మారింది. తప్పుడు పత్రాలు సృష్టించి సుమారు 800 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరీ నిర్మించి స్వంతంగా వినియోగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూమి కాపాడాలంటూ సోమవారం జిల్లా గ్రీవెన్స్ లో పిర్యాదు చేశారు. పిర్యాదుదారుడు బానోత్ హరి తెలిపిన వివరాల ప్రకారం ఇల్లటూరి జయరాజయ్య (హెచ్.నెం: 4-44) అనే వ్యక్తి పంచాయితీ డిమాండ్ రిజిస్టర్‌లో ఇంటి నంబర్ నమోదు చేయించుకుని గతంలో ఎవరో అమ్మినట్లు తప్పుడు పత్రాలు తయారు చేసి భూమిని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అక్రమాన్ని ప్రశ్నించిన వారిపై గుండాలతో దాడులు జరిపారని పగలు-రాత్రి తేడా లేకుండా నిర్మాణాలు చేపట్టి స్థలానికి ప్రహరీ నిర్మించుకున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా అక్రమంగా విద్యుత్ వినియోగిస్తూ గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆక్రమించిన భూమిని లక్షల రూపాయలకు విక్రయిస్తున్నారనే సమాచారం స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ విషయంపై ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా 23-03-2026న ప్రజావాణిలో ఎల్.టి.ఆర్ కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు చర్యలు కనిపించకపోవడం విమర్శలకు దారితీస్తోంది. అధికారుల నిర్లక్ష్యం కబ్జాదారులకు ఊతమిస్తోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### యూరియా వాడకం తగ్గాలి

# ఆరోగ్య పంటలు పండించాలి: డీన్ హేమంత్



**సత్తుపల్లి ఏప్రిల్28(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో గల రైతులకు వ్యవసాయంపై అవగాహన కోసం వ్యవసాయ కళాశాల ఆశ్వరావుపేట అసోసియేట్ డీన్ డా జె. హేమంత కుమార్ ఆధ్వర్యంలో, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విభాగంలో ప్రొఫెసర్ మరియు హెడ్ డాక్టర్. ఐ. వీ. శ్రీనివాస రెడ్డి, డా. ఆర్.శ్రీనివాస రావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ. వి. శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడడం వలన కలిగే లాభాలు, సాగు ఖర్చు గురించి, అధిక రసాయనాలను వాడడం వల్ల ప్రకృతిలో కలిగే అనర్దాలను రైతులకు వివరించారు. అలాగే ఆయిల్ పామ్ మరియు ఇతర ఉద్యాన పంటల సాగులో రైతులకు సలహాలు, మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. సేంద్రియ పద్ధతులను పాటించి వారి ఆరోగ్యంతో పాటు ఇతరుల ఆరోగాయాన్ని కాపాడే అవకాశం రైతుల చేతిలోనే ఉందని అన్నారు. ఆర్.శ్రీనివాస రావు మాట్లాడుతూ మార్కెట్లో గిరాకీ ఉన్న పంటలను, వరి విత్తనాలను సాగు చేసుకోవాలని, భవిష్యతరాలకు మనం ఇచ్చే అస్తి ఆరోగ్యకరమైన నేల, నీరు మరియు పర్యావరణం అని అన్నారు. శాస్త్రవేత్తలు విశ్వవిద్యాలయం ప్రతిపాదించిన ఆరు అంశాలను గురించి క్లుప్తంగా రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ మండల వ్యవసాయ అధికారి వై శ్రీనివాస్ రావు, పశువైద్య అధికారి డా.శశిదీప్ ,మండల ఉద్యాన శాఖ విస్తరణ అధికారి రాజేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్. అనూష, , సర్పంచ్ పొదిలి మారేశ్వర రావు, ఉప సర్పంచ్ రాధా కృష్ణ, పంచాయతీ సెక్రెటరీ రాజగోపాల్, ఐసిడిఎస్ ఏఎన్ఎం మంజుల, స్కూల్ టీచర్ శ్రీనివాస రావు, రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

### వార్డ్ ప్రజల

# యోగక్షేమాలే ముఖ్యం రాధికా బాబి

డ్రైనేజీ పనులను పరిశీలించిన 2వ వార్డ్ కౌన్సిలర్



**సత్తుపల్లి ఏప్రిల్28(ప్రజాజ్యోతి)** మున్సిపల్ పరిధిలోని 2వ వార్డ్ కౌన్సిలర్ వీరపనేని రాధికా బాబి మంగళవారం డ్రైనేజీ క్లీనింగ్ పనులను ఆమె పరిశీలించారు. దగ్గర ఉండి క్లీనింగ్ చేసే ప్రదేశాన్ని పరిశీలిస్తూ, బ్లీచింగ్ చల్లిస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు తమను గెలిపించినందుకు వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత నాపై ఉన్నదని, వార్డు ప్రజల యోగక్షమాలే నాకు ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ స్ యూత్ లీడర్ వల్లభనేని పవన్,మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాల కరువు

– ఎండలో 6 కి.మీ కాలినడక – టెంట్లు-మంచినీరు లేక అవస్థలు





**పాల్వంచ, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద పనిచేస్తున్న కూలీలు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వికలాంగులు సైతం ఈ పథకంలో పనిచేస్తున్నా వారికి ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు లేకపోవడం గమనార్హం.

**మండుటెండలో కిలోమీటర్ల కాలినడక**

గ్రామపంచాయతీ నుండి పని ప్రదేశానికి ఐదు నుండి ఆరు కిలోమీటర్ల దూరం ఉంది. ఈ దూరాన్ని కూలీలు మండుటెండలో కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. రవాణా సౌకర్యం లేక వృద్ధులు, వికలాంగులు, మహిళలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

**పని ప్రదేశంలో సౌకర్యాల లేమి**

కూలీలు పనిచేసే చోట ఎండ నుండి రక్షణ కల్పించే టెంట్లు లేవు. తాగునీటి సరఫరా లేదు. అత్యవసర సమయంలో వినియోగించేందుకు ప్రథమ చికిత్స పరికరాలు కూడా అందుబాటులో లేవు. వడదెబ్బ, డీహైడ్రేషన్ బారిన పడుతున్నా తక్షణ వైద్య సహాయం అందే పరిస్థితి లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులకు వినతి, హెచ్చరిక**

ఈ సమస్యపై పాల్వంచ మండల ఎంపీడీఓ వెంటనే స్పందించి కూలీలకు బాసటగా నిలవాలని సేవాలాల్ యువసేన నాయకులు భరత్ బానోత్ కోరారు. ప్రభుత్వ, అధికార యంత్రాంగం కార్మికుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. అలాగే ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పని ప్రదేశంలో నీడ, మంచినీరు, ప్రథమ చికిత్స, పిల్లల సంరక్షణ కేంద్రం వంటి కనీస సౌకర్యాలు కల్పించడం తప్పనిసరి. నిబంధనలను అమలు చేసి కూలీలకు ఉపశమనం కలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగనోట్ల ముఠా అరెస్ట్

– పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు, పరారీలో మరో ముగ్గురు

– సిఐ నాగరాజు, ఎస్ఐ యాయాతి రాజు, సిబ్బందిని అభినందించిన డిఎస్‌పి సతీష్ కుమార్




**అశ్వారావుపేట, 28, ప్రజాజ్యోతి :** చిన్న చిన్న వ్యాపారాలు చేసే వ్యాపారస్తులను,సామాన్య ప్రజలను లక్ష్యంగా చేసుకొని నకిలీ కరెన్సీని చలామణి చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అశ్వారావుపేట పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ సూచనలతో అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ఆపరేషన్ నిర్వహించిన సబ్ ఇన్స్పెక్టర్ యాయతిరాజు చాకచక్యంగా వ్యవహరించి భారీగా దొంగ నోట్లు చలామణి చేసే ముఠాను పట్టుకున్నారు. సర్కిల్ కార్యాలయంలో డి.ఎస్.పి సతీష్ కుమార్ పాత్రికేయులకు వెల్లడించిన వివరాల ప్రకారం ఈనెల 15వ తేదీ నియోజకవర్గ కేంద్రంలోని భద్రాచలం రోడ్ లో సంత మార్కెట్ వద్ద ఒక ఫర్నిచర్ వ్యాపారి దగ్గర నిందితులురూ.14,500కు సోఫా సెట్ కొనుగోలు చేశారు. నిందితులు ఆ వ్యాపారికి రూ. 5500 విలువగల 11 నకిలీ రూ. 500 రూపాయల నోట్లను ఇచ్చారు. ఆ వ్యాపారి నగదును ఎస్బిఐ బ్యాంక్ లో జమ చేసే క్రమంలో అవి నకిలీ కరెన్సీ అని తేలడంతో బ్యాంక్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏప్రిల్ 23వ తేదీ కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టగా అశ్వారావుపేటలోని నాయుడు ముత్యాలరావు ఇంట్లో నిందితులు తలదాచుకున్నట్లు సమాచారం అందింది. మంగళవారం ఉదయం ఆ ఇంటిపై పోలీసులు దాడి చేయగా నిందితుల వద్ద మిగిలిన దొంగ నోట్లు తగలబెడుతూ పట్టుబడ్డారు. ప్రధాన సరఫరాధారైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ఘంటవారి గూడెంకి చెందిన కోడెల్లి చిన్న (ఏ1), మధ్యవర్తైన దమ్మపేట మండలం లచ్చాపురం గ్రామానికి చెందిన కూనపాముల దుర్గాప్రసాద్ (ఏ2), స్థానికంగా పంపిణీధారైనా దమ్మపేట మండలం మల్కారం గ్రామానికి చెందిన నాయుడు ముత్యాలరావు (ఏ3)లను అదుపులోకి తీసుకున్న పోలీసులు పూర్తిగా విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నల్లజర్ల మండలం టి లక్ష్మీపురం గ్రామానికి చెందిన సుంకర ఫణి సుంకర ఆంజనేయులు బాపట్ల గ్రామానికి చెందిన సురేష్ రెడ్డి ల ద్వారా కోడెల్లి చిన్నాకు దొంగ నోట్లు సరఫరా అవుతున్నట్లు నిందితుల ద్వారా తెలుసుకున్నారు. సుంకర ఫణి పై పలు పోలీస్ స్టేషన్ లలో చీటింగ్ కేసులు నమోదైనట్లు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి రూ. 5వందల విలువ గల 11 దొంగ నోట్లు, మూడు మొబైల్ ఫోన్లు, నకిలీ నోట్లతో కొనుగోలు చేసిన సోఫా సెట్, రూ 2వేల అసలు నగదు, నిందితులు కాల్చివేసిన సగం కాలిన నోట్లు, లావాదేవీలకు సంబంధించిన ఫోన్ పే స్క్రీన్ షాట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని మరో ముగ్గురు పరారీలో ఉన్నారని అదుపులోకి తీసుకున్న వారిని కోర్టులో హాజరు పరచనున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి సురేష్ కుమార్, సిఐ నాగరాజు మాట్లాడుతూ సామాన్య ప్రజలు, చిరు వ్యాపారులు నగదు లావాదేవీల సమయంలో అప్రమత్తతగా ఉండాలని రూ.500 రూపాయల నోట్లు తీసుకునేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని సూచించారు. నగదు లావాదేవీల సమయంలో ఎటువంటి అనుమానం వచ్చిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా కేసును త్వరితగతిన చేధించి నిందితులను అదుపులోకి తీసుకున్న సీఐ నాగరాజు, ఎస్ఐ యాయాతి రాజు, స్థానిక పోలీస్ సిబ్బందిని డీఎస్పీ సురేష్ కుమార్ అభినందించారు

# నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి



- జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 28,(ప్రజా జ్యోతి)** జిల్లాలో నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 ప్రవేశ పరీక్షను ఎలాంటి లోపాలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 3వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 1078 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానుండగా, ఇందుకోసం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సింగరేణి ఉమెన్స్ కళాశాల, శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల, నవభారత్ ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులను ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, భద్రతా తనిఖీల దృష్ట్యా అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు పైన తప్పనిసరిగా ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అతికించుకోవాలని, అదనంగా మరో ఫోటోతో పాటు తాజా ఫోటో ఉన్న గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పర్సులు, వాచీలు, బెల్టు, చైన్లు, ఇయర్ రింగ్స్, బ్యాంగిల్స్, రింగులు వంటి వస్తువులు అనుమతించబడవని స్పష్టం చేశారు. అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు.పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163(బి) అమలు చేయాలని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, ప్రశ్నాపత్రాల రవాణా , పరీక్ష అనంతరం జవాబు పత్రాల భద్రత కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.పరీక్షా రోజున విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైనదని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ సీఐ సతీష్, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి వి వెంకటరమణ, కలెక్టరేట్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లు, నీట్ పరీక్ష ఇంచార్జ్ ప్రసాద్, పరీక్షా కేంద్రాల సూపర్డెంట్లు, తాసిల్దారులు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, విద్యుత్ శాఖ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### కలెక్టర్ దీపక్ తివారి

విరాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి): జిల్లాలో మే 3న నిర్వహించనున్న నీట్ పరీక్షను ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మొత్తం 1179 మంది అభ్యర్థులు నాలుగు పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాయనున్నారని తెలిపారు. కేంద్రాల్లో విద్యుత్, సీసీ కెమెరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అన్ని, సౌకర్యాలు కల్పించాలని



సూచించారు. అభ్యర్థులు హాల్ టికెట్‌లోని సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొబైల్ ఫోన్లను పూర్తిగా నిషేధించి, అభ్యర్థులపై కఠిన తనిఖీలు నిర్వహించాలన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు, వైద్య సేవలు, అంబులెన్స్, వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరీక్ష నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పరీక్ష జరగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు ఎస్పీ రాములునాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మీ వైఫల్యాలు, అవినీతిని ప్రశ్నించడమే తప్పా!

- ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు
- సిట్ పేరుతో అణిచివేసే కుట్ర
- మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం
- మన్నె క్రిశాంక్ ను పరామర్శించిన హరీష్ రావు

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌తో పాటు మరో ఏడుగురు పార్టీ కార్యకర్తలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావులతో కలిసి మంగళవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోలీసుల తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు,రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు, సిట్లు, కమిషన్లు వేస్తూ అణచివేసే కుట్ర చేస్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలతో పాటు ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యం కల్పిస్తామని చెప్పి నేడు నియంతలా వ్యవహరిస్తున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ నాయకత్వంపై ఫేక్ పోస్టులు పెడుతున్న వారి గురించి పోలీసులకు ఆధారాలతో సహా



ఫోన్ అప్పగించి క్రిశాంక్ ఫిర్యాదు చేశారు. కానీ తప్పు చేసిన వారిని వదిలేసి, కంప్లైంట్ ఇచ్చిన క్రిశాంక్ నే అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. దొంగలను వదిలేసి ఫిర్యాదుదారులను జైల్లో పెడతారా...? ముఖ్యమంత్రి, హోం మంత్రి రెండు బాధ్యతలూ మీరే పెట్టుకుని ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా రేవంత్ రెడ్డి. ఇదేనా మీ ప్రజాస్వామ్యం..? క్రిశాంక్ పై నాన్ బెయిలబుల్ కేసులు ఎలా పెడతారని సాక్షాత్తూ మెజిస్ట్రేట్ పోలీసులను ప్రశ్నించారంటేనే మీ కక్షసాధింపు ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందన్నారు. అంగన్వాడీ ఫోన్ల కుంభకోణం, టెన్త్ పేపర్ లీక్, హెచ్‌సీయూ గచ్చిబౌలి భూములు, సోమ్ డిస్టిలరీస్ వ్యవహారం, మిస్ వరల్డ్ పోటీల్లో మిస్ ఇంగ్లాండ్ వివాదం..ఇలా ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపినందుకే ఆయనపై వరుసగా కేసులు పెట్టారని ఆరోపించారు.

భారత పౌరులకు ప్రశ్నించే హక్కు లేదా? లగచర్లలో గిరిజనుల పైనా, మెదక్, సంగారెడ్డిలో మా నాయకులపైనా అక్రమ కేసులు బనాయించారు అని ప్రభుత్వంపై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఇలా కేసులు పెట్టి మళ్లీ గెలుస్తాననుకుంటే అది హిట్లర్ ను మించిన మూర్ఖత్వమే. జూబ్లీహిల్స్ ప్యాలెస్ లో కూర్చుని నేనే రాజు, నేనే మంత్రి అనుకుంటున్నావు. మీ అరాచకాలను గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. బెంగళూరు నుంచి ప్రైవేట్ హ్యాకర్లను తెచ్చి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కూర్చోబెట్టారు. ప్రతిరోజూ బీఆర్ఎస్ నేతల ఫోన్లను, మా ఇళ్ల ముందున్న సీసీ కెమెరాలను చట్టవ్యతిరేకంగా హ్యాక్ చేస్తున్నారు. మా ఫోన్లు ట్యాప్ చేస్తున్న ఐపీఎస్ అధికారులకు ఇదే మా హెచ్చరిక. మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. మేము అధికారంలోకి వచ్చాక రిటైర్ అయినా సరే మిమ్మల్ని ఎక్కడున్నా వదిలిపెట్టం. కచ్చితంగా విచారణ జరిపిస్తాం. చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న ఐపీఎస్ అధికారులకు తగిన మూల్యం తప్పదన్నారు. అప్పుడు మిమ్మల్ని రేవంత్ రెడ్డి కూడా కాపాడలేడు. మీ సొంత డబ్బుతో అడ్వకేట్లను పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా అక్రమ కేసులు బంద్ చేసి, ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు గురించి ఆలోచించు అని హితువు పలికారు. ప్రజలు మెచ్చే పాలన అందించు. క్రిశాంక్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. మళ్లీ పీటీ వారెంట్లు వేసి ఇబ్బంది పెట్టాలని చూస్తే మాత్రం చూస్తూ ఊరుకోం అని రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.

## తెలంగాణలో పెరిగిన ఎండల తీవ్రత

- ఇప్పటికే వడదెబ్బకు ముగ్గురు మృతి
- దేశవ్యాప్తంగా కొనసాగుతున్న హీట్‌వేవ్
- భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం

హైదరాబాద్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు రావడం కష్టంగా మారింది. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఎండల తీవ్రత కారణంగా తెలంగాణలో విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. వడదెబ్బతో ముగ్గురు మృతి చెందగా, పిడుగుపాటుకు ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇకపోతే దేశవ్యాప్తంగా హీట్‌వేవ్ కొనసాగుతున్నది. ఎండలు దంచికొడుతున్నాయి. చాలా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి, కొన్ని చోట్ల వరుసగా గత కొన్ని రోజుల నుంచి ఎండ తీవ్రత 40 డిగ్రీలు దాటుతోంది. అయితే అదే స్థాయిలో విద్యుత్తు వినియోగం కూడా జరుగుతున్నది. సోమవారం ఒక్క రోజే దేశవ్యాప్తంగా గరిష్టంగా 255.85 గిగావాట్ల విద్యుత్తును వినియోగించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఎయిర్ కండీషనర్లు, డిజర్ట్ కూలర్లు అధికంగా వాడడం వల్ల విద్యుత్తు వినియోగం కూడా పీక్ స్థాయికి చేరుకున్నది. విద్యుత్తు శాఖ డేటా ప్రకారం సోమవారం సుమారు 256 గిగా వాట్ల విద్యుత్తు వినియోగం జరిగినట్లు తెలిసింది.

ఈనెలలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ఈ నెల రెండో అర్థభాగం నుంచి విద్యుత్తు మోత మోగుతున్నది. శుక్రవారం రోజు 252.07 గిగావాట్లు, శనివారం ఏప్రిల్ 25వ తేదీన




256.11 గిగావాట్ల వినియోగం జరిగినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. అయితే గత ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గింది. ఆదివారం 238.15 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. కమర్షియల్, ఇండస్ట్రియల్ కంపెనీలు ఎక్కువగా సెలువు తీసుకోవడం వల్ల ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గినట్లు అంచనా వేశారు. దీంతో పాటు కొన్ని చోట్లు డస్ట్ స్టార్మ్, వర్షాలు పడడం వల్ల ఆదివారం వినియోగం తగ్గింది. గత ఏడాది అత్యధికంగా విద్యుత్తు వినియోగం జూన్‌లో రికార్డు అయ్యింది.

2025 జూన్‌లో ఓ రోజు గరిష్టంగా సుమారు 242.77 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. 2024లో గరిష్టంగా 250గిగావాట్ల విద్యుత్తును మే నెలలో వాడారు. ఇక 2023లో సెప్టెంబర్‌లో సుమారు 243.27 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. ఈ ఏడాది వేసవిలో ఎండలు మండనున్నట్లు ఐఎండీ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది గరిష్టంగా 270 గిగావాట్ల విద్యుత్తు వినియోగం జరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ నిపుణులు చెబుతున్నారు.

# గూగుల్.. ఏపీకి గేమ్ ఛేంజర్

- దేశానికి ఏపీ డేటా గేట్‌వేగా నిలుస్తుంది
- గ్రోత్ ఇంజిన్‌గా మారనున్న గూగుల్
- 2028 నాటికి గూగుల్ సెంటర్ పూర్తి
- కేవలం ఎంఓయూలతోనే కాదు..
- వాటిని ముందుకు తీసుకెళ్తున్నాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- గూగుల్ సెంటర్‌కు శంకుస్థాపన




విశాఖపట్నం,ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి): గూగుల్ రాక.. విశాఖకే కాదు.. ఏపీకి ఒక గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ చరిత్రలో మరచిపోలేని రోజు ఇదన్నారు. భారతదేశానికి ఏపీ..అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుంది. విశాఖలోని తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, గూగుల్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్.. ఏపీ టెక్నాలజీతోపాటు దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందన్నారు. టెక్నాలజీ హబ్‌కు భవిష్యత్‌లో తుర్లవాడ పేరు మార్మోగుతుందన్నారు. టెక్నాలజీలో ఏపీ సగర్వంగా తలెత్తుకొని నిలబడుతుంది. కొత్త ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ స్వాగతం పలుకుతుంది. ఏఐ డేటా సెంటర్ ఒక గిగావాట్ సామర్థ్యంతో పని చేస్తుంది. సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. ఇప్పుడు భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది. ప్రముఖ సంస్థలు విశాఖలో పెట్టుబడులకు రావడం శుభపరిణామం.

గూగుల్ ఆవిష్కరణలు.. ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రెండూ కలుస్తున్నాయి. ఓడరేవుల వంటి రంగాల్లో పని చేస్తున్న ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ.. ప్రజలకు కమ్యూనికేషన్‌తో అనుసంధానం చేస్తున్న మరో సంస్థ ఎయిర్‌టెల్.. ఈ మూడు సంస్థలు ఎప్పుడూ నూతన ఆలోచనలు చేస్తుంటాయన్నారు. 2028 సెప్టెంబర్ నాటికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలి. రెండు, మూడు నెలలు ముందుగానే పూర్తి చేసేందుకు సహకరిస్తాం. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తాం. భవిష్యత్‌లో అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా మారుతుంది. వ్యాపార నిర్వహణ ఖర్చు.. మిగిలిన నగరాలకంటే చాలా తక్కువగా ఉంటుంది. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఎంవోయూలకే పరిమితం కాదు.. ముందుకు ఎలా తీసుకెళ్లాలో చూపిస్తున్నాం. పెట్టుబడులు, ఒప్పందాలే కాదు.. ప్రారంభంలోనూ ముందున్నాం అని చంద్రబాబు అన్నారు. అలాగే విశాఖకు గూగుల్ రాక ఉత్తరాంధ్రకే గర్వకారణమని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటవుతోందని తెలిపారు. విశాఖను గూగుల్ ఎంపిక చేసుకోవడం ఏపీకి గర్వకారణమని వ్యాఖ్యానించారు. గూగుల్, ఎయిర్‌టెల్ రెండూ కీలక సంస్థలని వెల్లడించారు. సెప్టెంబర్ 2028 నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తవుతుందని స్పష్టం చేశారు. అతి త్వరలో అన్నిరంగాల్లో ఏఐ సేవలు వస్తాయని వివరించారు. 60 రోజుల్లో అనకాపల్లి, విశాఖపట్నానికి గోదావరి నీళ్లు వస్తాయని చెప్పుకొచ్చారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖకు అద్భుతమైన కనెక్టివిటీ ఉందని తెలిపారు. 2028 చివరినాటికి ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ తొలిదశ పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏఐ సిటీగా విశాఖ ఉంటుందని.. తెలిపారు. టెక్నాలజీలో దేశానికే గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ ఉందని వెల్లడించారు. పెట్టుబడిదారులే ఏపీకి భాగస్వాములని చెప్పారు. ఒప్పందాలే కాదని.. గ్రౌండింగ్ కూడా తమదే బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## త్వరలో ఎస్400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): రష్యాకు చెందిన ఎస్400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ త్వరలో ఇండియాకు రానున్నాయి. ఇవి ఐదో దశ డిఫెన్స్ సిస్టమ్స్. ఇప్పటికే నాలుగోదశ ఎస్400 క్షిపణులు ఇండియాకు చేరాయి. వీటిని ఇండియా గతంలోనే ఉపయోగించింది కూడా. గత ఏడాది పాకిస్తాన్‌పై ఇండియా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ దాడి సమయంలో భారత వాయుసేన.. ఎస్400 డిఫెన్స్ సిస్టమ్స్ ను ఉపయోగించింది. ఇప్పుడు ఎస్400 ఐదో దశలో ఇండియాకు అందించేందుకు రష్యా సిద్ధమైంది.వచ్చే నవంబర్ నెలలోనే ఇవి ఇండియాకు రానున్నట్లు సమాచారం. వచ్చే నెల మధ్యలో నాలుగో ఎస్ 400 క్షిపణి విధ్వంసక వ్యవస్థలు ఇండియన్ పోర్టుకు చేరుకుంటాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇండియా?రష్యాల మధ్య ఉన్న సైనిక సహకారం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్షిపణులు 400 కిలోమీటర్ల రేంజ్ కలిగి ఉన్నాయి. మరోవైపు కొత్తగా ఇంకో ఐదు ఎస్ 400 సిస్టమ్స్ కొనేందుకు కేంద్రం అంగీకరించింది. 400 కిలోమీటర్ల పరిధిలో భారత గగనతలంపైకి దూసుకొచ్చే క్షిపణుల్ని, విమానాల్ని ఇవి ధ్వంసం చేస్తాయి. ముఖ్యంగా పాకిస్తాన్ నుంచి సింధు నది ప్రాంతం నుంచి వచ్చే గగనతల దాడుల్ని ఇవి అడ్డుకుంటాయి. ఇప్పటికే భారత రక్షణ రంగ అధికారులు రష్యా సందర్శించి ఎస్400 సిస్టమ్స్ తనిఖీ చేశారు.

భారత్ కీ జనగణనా 2027 CENSUS OF INDIA

गृह मंत्रालय भारत सरकार

మన జన గణన
మన అభివృద్ధి

(జన గణన 2027 - మొదటి దశ)
స్వీయ గణన (SE) పై సాధారణ ప్రశ్నలు మరియు వాటి సమాధానాలు (పార్ట్-2)

స్వీయ గణన అంటే ఏమిటి?
స్వీయ గణన అనేది ఒక ఆన్‌లైన్ ప్రక్రియ; ఇందులో మీరు ఒక గణనకర్త కోసం వేచి చూడకుండా, మీ ఇంటి వివరాలను SE పోర్టల్ (se.census.gov.in)లో మీరే స్వయంగా పూరించి సమర్పిస్తారు.

స్వీయ గణన వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?
- వివరాలను సౌకర్యవంతంగా పూరించవచ్చు
- గోప్యతను నిర్ధారిస్తుంది
- జనాభా గణన ప్రక్రియను వేగవంతంగా మరియు సమర్థవంతంగా మారుస్తుంది

స్వీయ గణన పోర్టల్‌లోకి ఎలా లాగిన్ అవ్వాలి?
- రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతాన్ని ఎంచుకోండి
- కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ మరియు ఈమెయిల్ (ఐచ్ఛికం) నమోదు చేయండి
- ఓటిపి ద్వారా ధృవీకరించండి
- స్వీయ గణనను ప్రారంభించండి



మీ ఇంటి సరైన స్థానాన్ని ఎలా గుర్తించాలి?
- జిల్లా/పిన్ కోడ్‌ను ఎంచుకోండి
- ప్రాంతం/ల్యాండ్‌మార్క్‌ను నమోదు చేయండి
- మ్యాప్‌పై జూమ్ చేసి, మీ ఇంటి సమీపంలోని స్థానాన్ని గుర్తించండి (ఖచ్చితమైన చిరునామా కనిపించకపోయినా చింతించకండి)
- సరైన స్థానాన్ని గుర్తించడం అవసరం

నేను నా సమాచారాన్ని తర్వాత సవరించవచ్చా?
- అవును, మీరు రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత SE సమయంలో తుది సమర్పణకు ముందు సవరించవచ్చు.
- తుది సమర్పణ తర్వాత, గణన అధికారి సందర్శన సమయంలో మార్పులు చేసుకోవచ్చు.

SE పోర్టల్‌ను భారతదేశం వెలుపల నుండి యాక్సెస్ చేయవచ్చా?
లేదు, ఈ సౌకర్యం భారతదేశ భౌగోళిక సరిహద్దుల్లో మాత్రమే అందుబాటులో ఉంది.

సమర్పించిన తర్వాత ఏదైనా పొరపాటు కనుగొనబడితే ఏమి చేయాలి?
గణన అధికారి మీ ఇంటికి వచ్చినప్పుడు సవరణ చేయవచ్చు.

నేను ఫారమ్‌ను సేవ్ చేసి తర్వాత పూర్తి చేయవచ్చా?
అవును, మీరు మీ ప్రోగ్రెస్‌ను సేవ్ చేసుకొని, నిర్దేశించిన సమయంలోపు ఫారమ్‌ను పూర్తి చేయవచ్చు.

CBC 19108/13/0044/2627

టోల్‌ఫ్రీ - 1855

మన బాధ్యతను నిర్వర్తిద్దాం, జనగణనలో పాల్గొందాం.

CensusIndia2027

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967